Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

J.H.Kumar
HANUMAN Digitals
97043 78777,96421 56560
hanumandigitalsvizag@gmail.com
#48-7-46, First Floor, Flower Market,
Srinagar, Ramatalkies Down, VSP - 16
One Stop Solution for your Printing needs....

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 152 విశాఖపట్నం, 26 మార్చి 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## కశ్మీరీలు భారత్‌నే కోరుకుంటున్నారు



భారత్‌లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజల నుంచే స్వయంగా డిమాండ్లు వస్తున్నాయని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం అవుతారనే విశ్వాసం తనకు ఉందన్నారు. హోలీ సందర్భంగా లద్ధాఖ్‌లోని లేహ్ సైనిక స్థావరాన్ని రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. సైనికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీ దేశ రాజధాని, ముంబై ఆర్థిక రాజధాని అయితే లద్ధాఖ్ మన శౌర్యానికి రాజధాని అని అభివర్ణించారు. కాశ్మీర్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాను దాదాపు ఏడాదిన్నర క్రితమే చెప్పానన్నారు. ఎందుకంటే భారత్ పై దాడి చేసి

(మిగతా 2లో)

## ఐపీఎల్ 2024 పూర్తి షెడ్యూల్



బీసీసీఐ సోమవారం ఐపీఎల్ 2024 పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇంతకుముందు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ 7వ తేదీ వరకు మాత్రమే షెడ్యూల్ ఇచ్చింది. తాజాగా మిగతా షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 8 నుంచి మే 19వ తేదీ వరకు లీగ్ మ్యాచులు జరుగుతాయి. మే 21న క్వాలిఫయర్-1, మే 22వ తేదీన ఎలిమినేటర్, మే 24వ తేదీన క్వాలిఫయర్-2 జరగనున్నాయి. ఇక ఫైనల్ వచ్చేసి మే 26న జరుగనుంది. ఇందులో క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచులకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. అలాగే క్వాలిఫయర్-2తో పాటు ఫైనల్ మ్యాచ్ చెన్నైలో జరుగుతుంది.

## మీ ఇంటి వద్దకే రూ.4వేల పింఛన్: చంద్రబాబు



కుప్పం: తెలుగుదేశం స్థాపించినప్పటి నుంచి కుప్పంలో తిరుగులేని విజయం సాధిస్తున్నామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. బడుగు, బలహీనవర్గాలే పార్టీకి బలమని తెలిపారు. కుప్పంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్నికల పర్యటనకు ముందు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం కోసం వచ్చానని చెప్పారు. కుప్పంలో హింస, దోపిడీ రాజకీయాలు చేస్తున్నారని, పుంగనూరు నుంచి వచ్చిన వ్యక్తి దోచుకున్న డబ్బు మొత్తాన్ని కక్కిస్తానని అన్నారు.

"ఇప్పటిదాకా మీరు నాపై ఏడుసార్లు అభిమానం చూపించారు. కుప్పంలో వైకాపా అభ్యర్థికి ఈసారి డిపాజిట్లు కూడా రాకూడదు. నియోజకవర్గ అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం అడ్డుపడింది. కుప్పానికి హంద్రీనీవా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తెదేపా కూటమి ప్రభుత్వానిది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక పోలీసులతో వారిని నియంత్రిస్తాం. ఎన్నికలు సజావుగా జరగనివ్వాలని రౌడీలను హెచ్చరిస్తున్నా. తెదేపా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా.. జైలు నుంచి బయటికి రాగానే పార్టీ జెండా మోయడం ఆపలేదు. వైకాపా నాయకులు యథేచ్ఛగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారు. 'కేజీయఫ్' తరహాలో శాంతిపురంలో గ్రానైట్ తవ్వేశారు. ఈసారి కుప్పంలో తెదేపాకు లక్ష మెజార్టీ లక్ష్యం. పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నా" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

"వచ్చే ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు నాదే. వై నాట్ 175 అని జగన్ అంటున్నారు. వై నాట్ పులివెందుల.. అని నేను పిలుపునిస్తున్నా. రాష్ట్ర విభజన తర్వాత ఒంటిమిట్టను నేనే అభివృద్ధి చేశా. ఆ తర్వాత దాని చుట్టుపక్కల భూముల రేట్లు పెరిగాయి. రికార్డులు మార్చేసి పేదవాళ్ల భూములు లాక్కుంటున్నారు. వైకాపా నేతల వేధింపుల వల్లే

(మిగతా 2లో)

## ఉజ్జయిని మహాకాళేశ్వరుడి ఆలయంలో అగ్ని ప్రమాదం

### పూజారులతో సహా 13 మంది ఆహుతి



**భోపాల్:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయి నీ మహాకాళేశ్వరుడి ఆలయంలో సోమవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. హోలీ సందర్భంగా మహాకాళేశ్వరుడికి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో గర్భగుడిలో భస్మ హారతి ఇస్తుండగా ఒక్కసారిగా మంటలు చెల రేగాయి. దీంతో ఐదుగురు పూజారులతో సహా మరో ఎనిమిది మంది భక్తులకు మంటలు వ్యాపించి, తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారందరినీ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఆలయ గర్భగుడి గోడలు, పైకప్పుకు వెండి తాపడం ఉంది. ప్రతి సంవత్సరం హోలీ నాడు బాబా మహాకాల్‌కి ధూలెండి సమర్పిస్తారు. ఈ ఏడాది గర్భగుడి గోడలకు రంగు అంటుకోకుండా శివలింగంపై ప్లాస్టిక్ రేకులు వేశారు. సోమవారం ఉదయం భస్మ హారతి సమయంలో మహా కాల్‌కి గులాల్ సమర్పిస్తున్నప్పుడు ఆలయ గర్భగుడిలో అర్చకులు ఒకరికొకరు అభయహస్తం సమర్పిస్తుండగా హారతి పళ్లెంలో మండుతున్న కర్పూరంపై ధూలెండి పడి మంటలు చెలరేగాయి. ధూలెండి కారణంగా గర్భగుడిలో ఉన్న ప్లాస్టిక్ కవర్‌కు మంటలు అంటుకున్నాయి. దీంతో శివలింగంపై ఉన్న రేకులు కూడా మంటలు వ్యాపించాయి. అయితే కొద్దిసేపటికే మంటలు

(మిగతా 2లో)

ఉద్దేశ్యపూర్వకంగా మంచి చేయండి,
కాని అందరి దృష్టిలో గొప్పకోసం కాకుండా!



Web: www.freegurukul.org Android App: Free Gurukul

**విలేఖరులు కావలెను**

విశాఖపట్నం నుండి 33 ఏళ్లుగా ప్రచురితమవుతున్న ఒక తెలుగు దినపత్రికకు కాంట్రాక్టు పద్ధతిపై విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అన్ని పట్టణములలోను తెలివి తేటలతో, కష్టపడి, సొంతంగా వార్తలు, విశ్లేషణలు, వ్రాయగలిగిన వారు మీ బయోడేటాను 7013785256కు పంపగలరు.


శ్రీ సింహాద్రి అప్పన్న స్వామి

ఆహ్వానం
**శబల**
**భోజన పండుగలు**


గో సంతతి అంటే ఆవు, ఎద్దు, ఆడ దూడ, మగ దూడ


SAVE సంస్థ ఆధ్వర్యంలో

గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులతో సాంప్రదాయ విధానంలో చేసిన వంటలు

తేదీ 22-03-2024 నుండి 26-03-2024 వరకు

ప్రకృతి వ్యవసాయము, దేశవాళీ విత్తనాల వ్యాప్తి, స్థానిక ఆహారపు అలవాట్లు, సాంప్రదాయ వంట పాత్రల వాడకము, స్థానిక చేతి వృత్తుల వారికి ఉపాధి, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి S.A.V.E. సంస్థ వారు 5 రోజుల పాటు నిర్వహించే భోజన పండుగలకు అందరికీ ఆహ్వానం.


**నేడే ఆఖరి రోజు**


దయచేసి గమనించవలెను:

- అన్ని రోజులూ ఒకే రకమైన కార్యక్రమములు ఉంటాయి కనుక, అయిదు రోజులలో ఏదో ఒక రోజు వస్తే సరిపోతుంది.
- వసతి సౌకర్యం లేదు.
- Zero Solid Waste Generation (ఘన వ్యర్థాలు తయారు కాకుండా జరిగే) కార్యక్రమం కనుక ఇంటి నుండి స్టీల్ ప్లేట్, గ్లాస్ తీసుకొని రావలెను.
- సుభాష్ పాలేకర్ కృషి (SPK) అనగా ఆవు ఎరువుతో చేసే సహజ వ్యవసాయ పద్ధతి.

వేదిక:
సింహాచలం దేవస్థానం గోశాల
కృష్ణాపురం, సింహాచలం
విశాఖపట్నం
Click / Scan for Location

నమోదు కొరకు:
లింకు ద్వారా:
https://bit.ly/VizagNaturalFoodFest
Scan for Registration

Contact Details:
SAVE Office : 6309111427 (3 pm to 6 pm)
WhatsApp No. : 9949190769 (Surendra garu)
9490062627 (Satyanarayana garu)
9246627567 (Chalapathi Rao garu)
9989166979 (B.V.R. Raju garu)

ఆహ్వానించు వారు
శ్రీ విజయ్ రామ్ గారు
(ప్రకృతి [SPK] వ్యవసాయ సాధకులు)
SAVE Organisation

## అభిమానులకు జీవీఎల్ సందేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం లోక్‌సభ అభ్యర్థిగా బీజేపీ తరపున జీవీఎల్ నరసింహారావు పోటీ చేస్తారనే ఆశ ఆయన అభిమానుల్లో ఎంతోకాలంగా ఉంది. రాజ్యసభ సభ్యునిగా ఉంటూ గడచిన మూడేళ్లలో విశాఖపట్నాన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ఆకర్షణీయంగా తయారు చేసి ఇలాంటి ప్రజాప్రతినిధి మాకు కావాలి అనిపించేలా ఆయన ప్రజలను ఆకట్టుకున్నారు. అధిష్ఠానం ఆదేశాలతో ఆయన ఇక్కడ తన రాజకీయ కార్యకలాపాలు ప్రారంభించి విశాఖలో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. వందలాది మంది అనేక సంఘాలు, వర్గాలకు చెందినవారు ఎంతో చురుకుగా ఆయనను నిరంతరం కలుస్తూ వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా వాటిని పరిష్కరింపచేశారు. వారంతా తమతమ ప్రాంతాలలో జీవీఎల్ నరసింహారావు విశాఖ నుండి లోక్‌సభకు పోటీ చేస్తారని మనమంతా ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాబోయే ఐదేళ్లలో విశాఖకు మహర్దశ లభిస్తుందని, కేంద్రప్రభుత్వపరమైన అన్నిరకాల అభివృద్ధి ఇక్కడ సాధించగల ఏకైక నాయకుడు జీవీఎల్ అని వారంతా ప్రచారం చేశారు. అంతేకాకుండా నిస్వార్థపరుడైన ఏకైక రాజకీయ నేతగా అవినీతికి తావులేని, సొమ్ములు అక్కరలేని సహాయం జీవీఎల్ ఒక్కరే చేయడంతో మూడేళ్లలోనూ ఆయన ఖ్యాతి నగరమంతా విస్తరించింది.

వేలాదిమంది దివ్యాంగులకు ఉపకరణాలు ఇప్పించడంలోనూ, విశాఖకు వారణాసికి మధ్య వారాంతపు రైలు రప్పించడంలోనూ, విశాఖ రైల్వేజోన్ పని ప్రారంభింపచేయడంలోనూ, బీహెచ్‌ఈఎల్ యాజమాన్యంతో చర్చించి తుంగ్లాం గేటు తెరిపించి ఆ ప్రాంతీయులకు దగ్గర దారి ఏర్పాటు చేయించడంలోనూ, విశాఖ ఉక్కు అధికారులను పలుమార్లు కేంద్ర ఉక్కు మంత్రి వద్దకు తీసుకువెళ్లి వారి సమస్యకు పరిష్కారం కోసం కృషి చేయడంలోను, తూర్పుకాపులు, శిష్టకరణాలు, మరికొన్ని వెనుకబడిన తరగతులకు చెందినవారిని కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులయ్యే ఓబీసీ హోదా సాధించడంలోను జీవీఎల్ కృతకృత్యులయ్యారు.

కలిసిన ప్రతీ వ్యక్తిని ఆదరించి అతడికి కావలసిన ఏ సహాయాన్నైనా సంకోచించకుండా చేసిన ఫలితంగా జీవీఎల్‌కు లక్షలలో అభిమానులు ఏర్పడ్డారు. గ్రామగ్రామాన బీజేపీకి ఆదరణ పెరిగింది. విశాఖలో నివసిస్తున్న సుమారు 70వేల మంది ఉత్తర భారత ప్రాంతానికి చెందిన ఉద్యోగులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, కార్మికులు జీవీఎల్‌తో గడచిన మూడేళ్లలోను అనేక సందర్భాలలో కలిసి వారికి ఒక రాజకీయ అండగా నిలిచారు. ఉత్తరాంచల్ భజన మండలి నిర్వహించే ప్రతీ కార్యక్రమంలోను ఆయన పాల్గొని వారందరికీ పెద్ద అభిమానిగా నిలిచారు. హిందీలో అనర్గళంగా ప్రసంగించగల జీవీఎల్‌ను బీహారీ ఛట్‌పూజ సమితి ఘనంగా సత్కరించి తమ మద్దతు ప్రకటించింది. ఇలా చెప్పుకుంటూ వెళితే ప్రజాప్రతినిధికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన జీవీఎల్‌కు ఎంతో ఘనత లభించింది. అంతేకాకుండా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆయనను పరోక్షంగా అభినందించారు.

ఇలాంటి గొప్పనాయకుడికి స్వపక్షంలోనే కుట్రలు, కుళ్ళు, కుతంత్రాలు గల వ్యక్తులు వెన్నుపోటు పొడిచారు. జీవచ్ఛవంలాంటి నగర బీజేపీ కార్యాలయం జీవీఎల్ ద్వారానే ఊపిరిపోసుకుంది. తమలో తాము కొట్టుకొని వారు ఎదగకుండా పార్టీ అభిమానులను చేరనివ్వకుండా మూర్ఖపు విధానాలతో చచ్చి, బతుకుతున్న ఆంధ్రప్రదేశ్ బీజేపీ నాయకత్వం జీవీఎల్ ద్వారా పునర్జీవనం సాధిస్తుందనే నమ్మకం పార్టీ అభిమానుల్లోను, కార్యకర్తల్లోను పెరుగుతుంటే దానిని చూసి ఓర్చుకోలేక దుష్టచతుష్టయం లాంటి రాష్ట్ర అధిష్ఠానం ఆయనకు టిక్కెట్ రానీయకుండా చేసింది. కనీసం అనకాపల్లి సీటు అయినా కేటాయించాలని అన్ని సంఘాల ప్రతినిధులు పార్టీ అధిష్ఠానానికి లేఖలు రాశారు. కానీ నియోజకవర్గానికి ఏ మాత్రమూ పరిచయం లేని ఒక నూతన (పురాతన) నాయకుడిని ప్రత్యక్ష రాజకీయాలలోకి బీజేపీ దించి ప్రజలను అయోమయానికి గురిచేసింది. బీజేపీ అంటే ఆ నలుగురి ఆస్తి అనుకునే స్థితికి పార్టీని దిగజార్చారు.

ఈ నేపథ్యంలో తమ అభిమానులు నిరాశకు గురి కావద్దంటూ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు సోమవారం నాడు ఒక వీడియోను విడుదల చేశారు. ఇంతమంది అభిమానులను సంపాదించుకోవడం ఆనందంగా ఉందని, తను చేసిన కార్యక్రమాలను, తన సేవా నిరతిని గుర్తించి అభిమానులు తనకు టిక్కెట్ రాకపోవడంపై బాధగా స్పందిస్తున్నారని, ఎవ్వరూ నిరాశకు గురి కావద్దని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. తన సేవ దేనినీ కోరుకుంటూ చేసింది కాదని, ఒక సుశిక్షితుడైన భారతీయ జనతాపార్టీ కార్యకర్తగా మాత్రమే తాను పలు కార్యక్రమాలు నిర్వర్తించానని పార్టీ అధిష్ఠానం అనుమతితోనే తాను సంక్రాంతి సంబరాలు, రిపబ్లిక్ డే ఉత్సవాలు నిర్వహించానని, వాటిలో కేంద్రమంత్రులు కూడా పాల్గొన్నారని తాను ఎల్లపుడూ పార్టీకి విధేయుడిగానే ఉంటూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా విశాఖను మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని జీవీఎల్ వాగ్దానం చేశారు. జీవీఎల్ ఫర్ వైజాగ్ అనే గ్రూప్‌లో గల వేలాది మంది అభిమానులు ఎల్లప్పుడూ తనతో కలిసి ఉండాలని, వారందరి ద్వారానే విశాఖ ప్రగతి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. త్వరలోనే నగరానికి వస్తానని నూతన కార్యాచరణ ద్వారా విశాఖ ప్రాంత అభివృద్ధికి మళ్లీ కృషిని కొనసాగిద్దామని ఆయన హామీ ఇచ్చారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## కశ్మీరీలు భారత్‌నే కోరుకుంటున్నారు

ఆక్రమించుకోవాలనుకుంటే అక్కడి ప్రజలు భారత్‌లో విలీనాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. పైగా కాశ్మీర్ ప్రజలు దీనిపై గట్టిగా డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తోందా అంటే.. ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచనలు లేవన్నారు.

భారత్ ఏ దేశంపైనా దాడి చేయాలనుకోవడం లేదని స్పష్టం చేశారు. అలాగే భారత్ పై ఎవరైనా దాడి చేయాలని ప్రయత్నిస్తే వాళ్ళకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఒక్క పాకిస్తానే కాదు.. ప్రపంచంలో ఏ దేశంపైనా దాడి చేయాలనే ఉద్దేశం భారత్‌కు లేదని వివరించారు. అయితే పాక్ ఇతరుల భూభాగాన్ని ఆక్రమించినప్పటికీ పీవోకే స్వయంగా భారత్‌లో విలీనం అవుతుందని తనకు నమ్మకం ఉన్నట్లు వెల్లడించారు. భారత్ కు పొరుగువారితో మంచి సంబంధాలు ఉన్నాయి. తాము కూడా ఈ సంబంధాలను కొనసాగించాలనుకుంటున్నామన్నారు. అయితే దేశ ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి కాదు అని వివరించారు. ఎవరైనా భారతదేశ ప్రతిష్టపై దాడి చేస్తే, దానికి తగిన సమాధానం చెప్పే శక్తి తమ దేశానికి ఉందన్నారు. ఇప్పటికిప్పుడు చైనా నుంచి ఎలాంటి ముప్పు వచ్చినా భారత్ ఎదుర్కొంటుందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదిగిందని ఉద్ఘాటించారు. పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలు కొనసాగించడం మంచిదని నాడు అటల్ జీ చెప్పేవారన్నారు. అయితే పొరుగు వారు ఇలా ఆలోచించరు అని వాజ్‌పేయి చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.

## మీ ఇంటి వద్దకే రూ.4వేల పింఛన్: చంద్రబాబు

సుబ్బారావు కుటుంబం చనిపోయింది. ఆయన కుమార్తెకు భరోసా ఇచ్చా. భూమి అప్పగిస్తామని చెప్పా. భూముల కోసం ఎన్‌ఆర్‌ఐను వేధించారు. మన భూమి, స్థలాలను కాపాడుకునేందుకు ఇన్ని బాధలు పడాలా? నంద్యాలలో అబ్దుల్ సలాం ఎంతో మనోవేదనతో చనిపోయాడు. అరాచకాలకు అడ్డుకట్టవేయాలంటే తెదేపా అధికారంలోకి రావాలి" అని చంద్రబాబు అన్నారు.

రాష్ట్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే తెదేపా, భాజపా, జనసేన పార్టీల అజెండా అని చంద్రబాబు అన్నారు. "రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సాయం అవసరం. ఈసారి 160 అసెంబ్లీ, 24 లోక్‌సభ స్థానాలు గెలవాలి. మేం అధికారంలోకి వచ్చాక రూ.4వేల పింఛను ఇంటివద్దకే తెచ్చి ఇస్తాం. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను కాపాడింది మన పార్టీయే. వక్ఫ్ బోర్డు ఆస్తులు రక్షించాం. ప్రతి నియోజకవర్గానికి ప్రణాళిక తయారు చేసి అభివృద్ధి చేస్తాం" అని చంద్రబాబు అన్నారు.

## ఉజ్జయిని మహాకాళేశ్వరుడి ఆలయంలో అగ్ని ప్రమాదం

అదుపులోకి వచ్చాయి. అగ్నిప్రమాదంతో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది.

గర్భగుడిలో ఉన్న పూజారులు, భక్తుల రసాయనాలతో కూడిన రంగుల తాకిడికి మంటలు మరింతగా వ్యాపించాయి. దీంతో అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయని పూజారి ఆశిష్ చెప్పారు.ప్రమాద వార్త తెలిసిన వెంటనే పోలీసులు, ఆలయం వద్ద ఉన్న భక్తులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. 'గర్భగృహ'లో భస్మ హారతి సందర్భంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 13 మందికి గాయాలయ్యాయి. వారికి వైద్య చికిత్సలు కొనసాగుతున్నాయని జిల్లా అధికారి నీరజ్ కుమార్ సింగ్ మీడియాకు తెలిపారు.

# కాపు ఉద్యమ కారకుడు చంద్రబాబు

### నోరెత్తని పవన్-ముద్రగడ



ఏపీలో ఎన్నికల వేళ వైసీపీలో చేరిన కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం.. తన పని మొదలుపెట్టేశారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు విపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తూ ఇవాళ మాటల దాడి ప్రారంభించారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలుకు చెందిన కాపు నేతలతో ఇవాళ భేటీ అయిన ముద్రగడ.. కాపు ఉద్యమం సమయంలో చంద్రబాబు, పవన్ వ్యవహరించిన తీరును వారితో పంచుకున్నారు.

కిర్లంపూడిలో ముద్రగడను పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలుకు చెందిన కాపు నేతలు కలిశారు. వారితో మాట్లాడుతూ ముద్రగడ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాపు ఉద్యమానికి కారకుడు చంద్రబాబు నాయుడని ఆయన ఆరోపించారు. కాపులకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పి మోసం చేయడం వల్లే ఉద్యమం చేయాల్సి వచ్చిందన్నారు. ఇచ్చిన హమీని అమలు చేయకుండా రోడ్డెక్కే పరిస్థితిని చంద్రబాబు కల్పించారని ఆరోపించారు.

గతంలో చంద్రబాబు పక్కన ఉన్న పవన్ కళ్యాణ్ ఉద్యమకారులను కొట్టినా..కేసులు పెట్టినా ఎప్పుడు మాట్లాడలేదంటూ ముద్రగడ మరో సంచలన ఆరోపణ చేశారు. కాపు ఉద్యమాన్ని అణిచి వేయడానికి చంద్రబాబు పక్క నుండి పవన్ కళ్యాణ్ చేసిన ఉపకారం అంతా ఇంతా కాదంటూ వ్యంగాస్త్రాలు సంధించారు. పిఠాపురం నుండి పోటీ చేస్తే లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తానని చెబుతున్న పవన్....ఓటర్లు అమ్ముడు పోతారు అనే భావం వ్యక్తం చేయడం సరికాదన్నారు. పిఠాపురం ఓటర్లు డబ్బులకు అమ్ముపోయిన వారిగా మాట్లాడడం బాధాకరంగా ఉందన్నారు.

## టిడ్కో గృహాలలో నీటి సమస్య..పట్టించుకోని అధికారులు

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటీ శ్రీ రామ్ నగర్ కాలనీలో గల టిడ్కో గృహాలలో కొన్ని బ్లాక్ లలో వాడుక నీటి సమస్య తీవ్రమైంది.ఈ సముదాయాలలో నిర్మించిన నీటి ట్యాంకర్ లో నిల్వ చేయబడుతున్న నీటిలో సుద్ద పేరుకుపోయి వాటిని బ్లాక్ లపై నిర్మించిన ట్యాంక్ ల లోకి పంపడం,ట్యాంక్ నుంచి పైప్ ల ద్వారా కిందన ఉన్న బ్లాక్ లలోకి వచ్చే ప్రక్రియలో పైపులలో సుద్ద పేరుకుపోవడంతో ఇళ్లలో అమర్చిన ట్యాప్ ల ద్వారా నీరు రావడం లేదు. ముఖ్యంగా సి 2 బ్లాక్ లో ఈ సమస్య తీవ్రంగా ఉంది.దీనితో మున్సిపాలిటీ త్రాగునీటి ట్యాంకర్లు వచ్చినప్పుడు వాటి ద్వారానే వాడుక నీటిని కూడా పట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

ఇదే విషయమై టిడ్కో ఉన్నతాధికారులకు సుమారు నెల రోజుల క్రిందట ఫోన్ లైన్ లో సమస్యను వివరించగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం(అప్పుడు) త్వరలో ఎలక్షన్ కోడ్ వచ్చేస్తుంది వారి డివిజన్ లో ఉన్న ప్రాంతాలలో కట్టిన బ్లాక్ లను అప్పగించే పనిలో నిమగ్నమై ఉన్నామని సంభందిత కాంట్రాక్టర్లకు, వర్కర్లకు ఖాళీ లేదని ఎన్నికల కోడ్ రాగానే ఖాళీ అవుతామని అప్పుడు చేయిపిస్తామని బదులిచ్చారు.

కానీ ఎన్నికల కోడ్ వచ్చి సుమారు 10 రోజులు కావస్తున్నా ఇప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని బాధితులు వాపోతున్నారు.సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని గృహ యజమానులు కోరుతున్నారు.

## ఎన్నికల కోడ్ అమలు లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

**విజయనగరం:** ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిన 48 గంటలలోనే బహిరంగ ప్రదేశాలలో ఉన్నటువంటి పోస్టర్లు, ఫ్లెక్సీ లు, ఫోటో లు, ఇతర రాజకీయ సంబంధమైన ప్రకటనలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొన్ని చోట్ల తొలగించలేదని పత్రికలలో వార్తలు వస్తున్నాయని, గడువు ముగిసినా తొలగించని అధికారుల పై కోడ్ ఉల్లంఘన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ భవనాల పై ఉన్న పోస్టర్లను, ఫ్లెక్సీలు, ఫోటో లు, ప్రభుత్వ వెబ్సైటు లో నున్న ప్రకటనలను 24 గంటల్లోనే తొలగించవలసి ఉందని, ఇక పై ఎక్కడైనా కోడ్ అమలు లో పై నిర్లక్షయంగా ఉంటే సహించేది లేదని, అటువంటి అధికారుల పై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

అలాగే ప్రైవేట్ భవనాలపై ఉండే ప్రకటనలను కూడా 72 గంటల్లోనే తొలగించవలసి ఉందని, కోడ్ వచ్చి 10 రోజులవుతున్నందున యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేసుకొని తక్షణమే తొలగించాలని ఆదేశించారు

పంచాంగం

మంగళవారం 26-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

| | |
|---|---|
| తిథి | : బ. పాడ్యమి ప. 01.20 |
| నక్షత్రం | : హస్త ప. 12.28 |
| వర్జ్యం | : రా. 09.11 ల 10.55 |

## పీలా వెంకటలక్ష్మి, శ్రీకాంత్ రాజు, లకు ఘనస్వాగతం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అల్లూరు జిల్లా, పాడేరు పరిశీలకులు ఈరోజు నియోజకవర్గ పర్యటనలో సీలేరు జీకే వీధి మండలం ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో. పరిశీలకులు పీలా వెంకటలక్ష్మి ,శ్రీకాంత్ రాజులకు, ఘన స్వాగతం పలికిన వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు.

## క్షేత్ర స్థాయిలో పని చేసే కొందరు అధికారులు వైసీపీకి కొమ్ము కాస్తున్నారు: చినరాజప్ప



ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా కొందరు అధికారులకు వైసీపీ వాసన పోవడం లేదని టీడీపీ నేత నిమ్మకాయల చినరాజప్ప విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం పక్కాగా పని చేస్తున్నప్పటికీ... క్షేత్ర స్థాయిలో పని చేసే కొందరు ప్రభుత్వ ఉద్యోగులు వైసీపీకి కొమ్ము కాస్తున్నారని చెప్పారు. ఇటీవల కొందరు అధికారులపై ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలే దీనికి నిదర్శనమని తెలిపారు. విశాఖను వైసీపీ నేతలు డ్రగ్స్, గంజాయి హబ్ గా మార్చేశారని చినరాజప్ప దుయ్యబట్టారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత డ్రగ్స్ మాఫియా గుట్టు బయటపడిందని అన్నారు. డ్రగ్స్ వ్యవహారాన్ని కూడా తమపైకి నెట్టేసే ప్రయత్నాలను వైసీపీ నేతలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు చెప్పే అసత్యాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. పెద్దాపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

మంగళవారం 26-03-2024

## చురుకుగా వ్యవహరిస్తున్న ఈసీ

ఎన్నికల కమీషన్ కొంచెం చురుకుగానే వ్యవహరిస్తోంది. మొన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని, నిన్న తెలుగుదేశం ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించకుండా అడ్డుపడింది. మాజీమంత్రి ముత్తంశెట్టి సైతం ఈసీ అంక్షలకు కార్యాలయం ప్రారంభించకుండానే వెనుదిరగవలసి వచ్చింది. ఆదివారం అయితే తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్త లందరిని పోలీసులు కొంచెం సేపు అదుపులోకి తీసుకొని తరువాత వార్నింగ్ ఇచ్చి వదిలిపెట్టారు. వాస్తవానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటినుండి మళ్లీ ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు దేశంలోను, రాష్ట్రంలోను, ప్రతీ జిల్లాలోను ఎన్నికల కమీషన్ ముఖ్య అధికారులే సర్వాధికారులు. జిల్లా కలెక్టర్లే ప్రధాన ఎన్నికల అధికారులు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తరువాత అప్పటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం అధికారాలు, బాధ్యతలు అన్ని ఉపసంహరించబడతాయి. కేవలం ఆపద్ధర్మ ప్రభుత్వాలుగానే అవి కొనసాగుతాయి. ఈ ప్రభుత్వాలకు అనగా ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎటువంటి నిర్ణయాధికారాలు లేదా కొత్త పథకాలు ప్రకటించే అధికారాలు, కనీసం తమ పథకాల గురించి చెప్పుకునే అవకాశాలు కూడా ఉండవు. ఆపద్ధర్మ ప్రభుత్వం అంటే అత్యవసర పరిస్థితులలో మాత్రమే గవర్నర్ సూచన మేరకు ఎన్నికల కమీషనర్‌తో సంయమనం పాటిస్తూ విధులు నిర్వహించవలసి ఉంటుంది.

ఎన్నికల కమీషన్ సర్వశక్తివంతమైనది. ఈ కమీషన్‌లో పనిచేసే అధికారులు పూర్తిగా ప్రజాస్వామ్య విధేయులై నూరుశాతం నిజాయితీగా, నిష్కర్షగా తమ విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి. తమకు అనుకూలమైన లేదా ఇష్టమైన రాజకీయ పార్టీల పట్ల అభిమానంగాని, విధేయతగాని చూపరాదు. ఒకవేళ ఎవరైనా అలా చూపిస్తున్నట్లుగా గమనిస్తే సాక్షాధారాలతో సహా సీ విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. తగిన స్పందన లేకుంటే కేంద్ర ఎన్నికల కమీషన్‌కు మెయిల్ ద్వారా తమ ఫిర్యాదును విశదంగా పంపవచ్చును. యువతరం, విద్యాధికులు, యువన్యాయవాదులు, ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యతలు స్వీకరించిన సంస్థలు, సమాచార హక్కుచట్టం ప్రోత్సాహకులు, వినియోగదారుల సంఘాల నేతలు, కార్యకర్తలు ఇంకా చెప్పాలంటే బాధ్యతగల ప్రతీపౌరుడు ఎన్నికల విధుల నిర్వహణలో అపసవ్యతలు, ఆశ్రిత పక్షపాతం, ప్రలోభాలు, దౌర్జన్యాలు, హింస, ధనం, మద్యం వంటి వాటి పంపిణీ వగైరాలపై నిర్భయంగా ఫిర్యాదులు చేయవచ్చు. ప్రజల తీవ్ర స్పందన మాత్రమే వారికి న్యాయం లభించేలా చేస్తుంది.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటినుండి ఆదివారం వరకు కొన్ని సోషల్ మీడియా సంస్థలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రచారం కొనసాగింది. ఇది చట్టవిరుద్ధమని తెలిసినప్పటికీ ప్రభుత్వం తరపున ప్రకటనలు వెలువడడంపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికలలో గెలవడమే ధ్యేయంగా, పట్టుదలగా అనేకమంది తమ ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రజలలో కొందరు స్వచ్ఛందంగాను, కొందరు వాణిజ్యపరంగాను, మరికొందరు కిరాయి తీసుకొని, ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. పత్రికలు, సోషల్ మీడియా తమదైన శైలిలో నల్లధనాన్ని స్వీకరించి అటుఇటు కాకుండా ఎన్నికల కమీషన్‌ను ఏమార్చే విధంగా వార్తలు తయారు చేసి ప్రసారం, ముద్రణ చేస్తున్నారు. ఇక కరపత్రాలను, ప్రచార సామాగ్రిని ముద్రించే వారి సంఖ్య అంతులేకుండా ఉంది. ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి పనిని ఎవరు నిర్వర్తించినా అట్టివారి సంస్థ పేరు ముద్రించిన ప్రతుల సంఖ్య వగైరాలను ఎన్నికల అధికారులకు ఏరోజుకారోజు తెలియజేయాలని, బిల్లులు, రశీదుల నకళ్లు సమర్పించాలని ముద్రించిన ప్రతీ కాగితంపైన ముద్రించిన ప్రెస్‌యొక్క పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ మరియు ముద్రించిన ప్రతుల సంఖ్య విధిగా ఉండాలని ఎన్నికల కమీషన్ నిర్దేశించింది. కానీ అధిక శాతం కరపత్రాలపైన, ఫ్లెక్సీలపైన ముద్రాపకుల చిరునామా ప్రచురణ కర్తల పేరు, చిరునామాలు ఉండడం లేదు. ఇది కూడా జైలుశిక్షతో కూడిన దండనీయమైన అపరాధం. ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తే తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయి.

ప్రజలు తమ బాధ్యతాయుత ప్రవర్తనను నిర్భయంగా ప్రదర్శించి అక్రమాలపై ప్రతిధ్వనిస్తే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించబడతాయి. తనను ఓటు అడుగుతున్న అభ్యర్థులలో ఏ ఒక్కరూ కూడా తనకు నచ్చనట్లయితే నోటా అనే గుర్తుపై తన ఓటును ముద్రించి తన స్వేచ్ఛాపూరిత భావాన్ని ప్రకటించే హక్కును ఎన్నికల సంఘం పౌరులకు కల్పించింది. దీనిని కూడా అత్యధికులు ఆత్మసాక్షిగా వినియోగించుకుంటే రాజకీయ రంగ ప్రక్షాళనకు అవకాశాలు లభిస్తాయి.

-సూరంపూడి వీరభద్రరావు

## వైజాగ్ ను మాదక ద్రవ్యాల కేంద్రంగా మార్చిన వైసిపి ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం పట్టణాన్ని మాదకద్రవ్యాల కేంద్రంగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వాని దేనని జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విజయరామరాజు పేట నాయకులు, కార్యకర్తలతో కొణతాల రామకృష్ణ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ. యువత మత్తు పదార్థాలకు బానిస అయిపోతుందన్నారు ఓటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మత్తుపదార్థాలు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు యువతకు గ్రంథాలయాలు వ్యాయామశాలలో ఏర్పాటు చేస్తామన్నారు ముందుగా శ్రీ. మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకుని, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి విజయరామరాజు పేటలోని మాధవసదన్ లో స్థానికులే మూడు పార్టీల నాయకులు మరియు కార్యకర్తలని కలిశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ మాట్లాడారు స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువత తమ ప్రాంతానికి ఒక గ్రంథాలయం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఒక మహిళ తన ప్రాంతంలోని రోడ్ల అధ్వాన్న స్థితి గురించి చెప్పారు. . . ఈ కార్యక్రమంలో బీజేపీ, తెలుగుదేశం నాయకులు పాల్గొని పొత్తు యొక్క ఆవశ్యకతను మరియు గాజు గ్లాస్ గుర్తుని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అనకాపల్లి జిల్లా అధ్యక్ష్యులు బుద్ధ నాగ జగదీష్, అనకాపల్లి టీడీపీ పట్టణ అధ్యక్ష్యులు డా నారాయణ రావు, మాజీ శాసనసభ్యులు పీలా గోవిందా సత్యనారాయణ మరియు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు, స్టేట్ ఓబీసీ మోర్చా సెక్రటరీ కర్రి రామకృష్ణ పాల్గొన్నారు.

## కోట్ని వీధిలో వైసీపీలోకి చేరికలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని కొట్నివీధి కళ్యాణ మండపంలో జీవీఎంసీ 84 వ వార్డు వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. పే 84 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వైసీపీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా జనసేన పార్టీకి చెందిన 20 మంది యువకులు కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వీరిని మలసాల భరత్ కుమార్ పార్టీ కండువా వేసి వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు వైసీపీకి బ్రహ్మరథం పడుతున్నారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రిని జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేయడానికి రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా వైసీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేలను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు, నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దంతులూరి దిలీప్ కుమార్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీకృష్ణ, జాజుల రమేష్, మలసాల కుమార్ రాజా, అప్పికొండ రవిశంకర్, కెపి సతీష్, గొల్లవిల్లి జానకిరామ్, పన్నీర్ మహేష్ గాది మాధురి నాయుడు సురేష్ ఈగల మహేష్, కోరుకొండ అప్పలసూరి,ఉగ్గిన అప్పారావు, ఉమ్మిన పైడిరాజు,పిల్లల శివ అప్పారావు, మరియు 84 వ వార్డు వైసిపి నాయకులు,విలీన గ్రామాల వైసిపి నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులకు అవసరమైన నిధులు విడుదల చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీర్చడానికి అవసరమైన బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యమని అధికార వైసిపి నిత్యం ప్రకటిస్తుంది తప్ప ఆచరణలో ఆసుపత్రులకు అవసరమైన నిధులు విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. భవన నిర్మాణాలకు ఇచ్చిన ప్రాధాన్యత రోగుల వైద్య సేవలు మెరుగుపడేందుకు అవసరమైన వైద్య సదుపాయాల కోసం ప్రభుత్వం శ్రద్ధ చూడంలేదు. జిల్లా కేంద్రమైన ఎన్టీఆర్ ఆసుపత్రిలో నిధుల కొరత కారణంగా రోగులకు సరిపడా మందులు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నది. ఎన్టీఆర్ ఆసుపత్రిలో మందులు అందుబాటులో లేకపోవడంతో కమ్యూనిటీ, ప్రాంతీయ ఆసుపత్రుల నుండి మందులు తీసుకొచ్చి ఇస్తున్నారంటనే పరిస్థితి ఏ విధంగా వుందో అర్థమౌతుంది. పెరుగుతున్న రోగుల అవసరాలకు తగ్గట్లుగా మందులు సరఫరా చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదలుగొని కమ్యూనిటీ, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రిల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందుల కొరత తీవ్రంగా వుండడంతో అనివార్య పరిస్థితుల్లో పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి వేల రూపాయలు అప్పులు చేసి ఖర్చు చేయాల్సి వస్తుంది. ఈ పరిస్థితులు కొనసాగకుండా తక్షణమే ఎన్టీఆర్ ఆసుపత్రితో సహా రోగులు రద్దీగా వుండే ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా సరఫరా చేయాలి. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని ఆసుపత్రులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

## ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు





**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):** మండలంలో దుప్పుతూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠలలో సోమవారం నాడు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.నియోజకవర్గ శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు(కన్నబాబు),టీడీపీ సీనియర్ నాయకులు,మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు,బీజేపీ సమన్వయకర్త రాజానా సన్యాసి నాయుడు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి,బీజేపీ, టిడిపి, జనసేన యలమంచిలి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్,మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మలు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు యర్రయ్యదొర,నాలుగు మండలాల బీజేపీ,వైసిపి, టీడీపీ,జనసేన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాకు అనకాపల్లి డిస్ట్రిక్ట్ రిజిస్ట వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కే కరుణ్ కుమార్ గుప్తా , పూర్వపు అధ్యక్షుడు టీ కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక వై ఎమ్ వి ఏ శ్రీధరాల వెంకటరమణ ఏసీ హాల్ నందు నూతన జిల్లా అధ్యక్షుడు వంకాయల ఈశ్వరరావు , కార్యదర్శి ఎన్ ఎస్ ప్రకాష్ గుప్తా, కోశాధికారి వై సతీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా మెడికల్ స్టోర్స్ యజమానులు, వివిధ జిల్లాల నాయకులు సమావేశానికి హాజరైనారు.

## ఘనంగా ప్రారంభమైన నూకాంబికా అమ్మవారి పండగ చాటింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో జాతర, కొత్త అమావాస్య, పండగ చాటింపు ఆదివారం ప్రారంభమైంది. ముందుగా ఆలయంలో ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త అమావాస్య పండుగ చాటింపు ప్రతిరోజు పట్టణ పురవీధుల లో జరుగుతోంది. ముత్తైదువులు తలపై అమ్మవారి ఘటాలను పెట్టుకొని పట్టణమంతా పండగ చాటింపు జరుపుతారు.ఈ కార్యక్రమంలో. ఆలయ సహా కమిషనర్. బండారి ప్రసాద్. అర్చకులు. భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీ సీటు గవర్లకే కేటాయించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా స్థానికుడైన మలసాలభరత్ కుమార్ కు అసెంబ్లీ టికెట్ ఇచ్చినందుకు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అనకాపల్లి ఎంపీ సీటు కూడా స్థానికులైన గవర్లకు కేటాయించాలని, జగన్మోహన్రెడ్డిని, వైవి సుబ్బారెడ్డిని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు కోరారు. రాష్ట్రంలో ఎక్కువగా నివశిస్తున్న28నియోజకవర్గాల్లో, పార్టీ గెలుపునకు ముఖ్య కారకులు గవర్లేనని, రాష్ట్రంలో అత్యధిక గవర్లు నివశిస్తున్న అనకాపల్లి నియోజకవర్గం ఎంపీ గా గవర సామాజిక వర్గానికి పార్టీ గుర్తించి సీటు యివ్వాలని రమణ అప్పారావు కోరారు.

గతంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటుకు, అసెంబ్లీకి గవర్లకు సీట్లు కేటాయించారని రమణ అప్పారావు గుర్తు చేశారు.

## వైసీపీ నుండి జనసేనలో చేరిన యువకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోట మండలంలో జమాదుల పాలెం గ్రామానికి చెందిన 40 మంది యువకులు సోమవారం వైసీపీ నుండి జనసేనలో చేరారు .రింగ్ రోడ్డు లోని పార్టీ ఎన్నికల కార్యాలయంలో జనసేన టిడిపి బిజెపి అనకాపల్లి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ సమక్షంలో వీరు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరికి రామకృష్ణ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో వీరందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని ప్రజల్లోకి గాజు గ్లాసు గుర్తు తీసుకువెళ్లి జనసేన ను గెలిపించాలని యువతకు దిశా నిర్దేశం చేశారు .ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి ..రామకృష్ణ నాయకత్వం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# మీ ఇంట్లోనే సహజమైన లిప్ బామ్ చేసుకోండి

స్వయంగా లిప్ బామ్ తయారు చేసుకోండి: చలికాలంలో పెదాల సంరక్షణ కోసం లిప్ బామ్ ఉపయోగించండి. మార్కెట్ లో కొనుగోలు చేసేవి కాకుండా సహజ ఉత్పత్తులు వాడితే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఇంట్లోనే లిప్ బామ్ ఎలా తయారు చేసుకోవాలో ఇక్కడ ఐడియాలు ఉన్నాయి, చూడండి.



చలికాలంలో పెదవులు పగలడం అనేది చాలా సాధారణమైన విషయం. వాతావరణం కాకుండా, పెదవులు పొడిబారడానికి మరో కారణం తక్కువ నీరు త్రాగడం. పెదవులు సహజమైన తేమను కోల్పోయినప్పుడు ఇలా జరురుగుతుంది. కాబట్టి పెదాలు సహజమైన రంగుతో అందంగా ఉండాలంటే తగినంత నీరు తాగుతుండాలి. కొన్నిసార్లు నీరు సమృద్ధిగా తాగినప్పటికీ కూడా పెదాలలో పగుళ్లు ఏర్పడతాయి. ఎందుకంటే ఇక్కడ మృదువైన చర్మం ఉంటుంది, ఇలాంటి పరిస్థితుల్లో బయటి నుంచి కూడా తగిన సంరక్షణ చర్యలు తీసుకోవాలి.

ఈ చలికాలంలో పెదాల పగుళ్లకు లిప్ బామ్ చక్కని పరిష్కారంగా ఉంటుంది. పెదవులపై లిప్ బామ్ అప్లై చేయడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే మార్కెట్‌లో లభించే లిప్ బామ్‌లలో అనేక రకాల రసాయనాలు ఉంటాయి, వాటి కారణంగా మీ పెదవులు సహజ రంగును కోల్పోవచ్చు, ఆ రసాయనాలు నోటిలోకి వెళ్లినపుడు ఏమంత హానికరం కాకపోయినా, శ్రేయస్కరం అయితే కాదు.


**లిప్ బామ్ ఎలా తయారు చేయాలి** :

**బీట్‌రూట్ లిప్ బామ్** : నేచురల్ లిప్ బామ్ చేయడానికి, ముందుగా మీరు బీట్‌రూట్‌ను తొక్క తీసి, ఆ తర్వాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఈ ముక్కలను గ్రైండ్ చేసి, దాని రసాన్ని ఒక స్ట్రైనర్ లేదా గుడ్డ సహాయంతో వడకట్టండి. ఇప్పుడు బీట్‌రూట్ రసాన్ని బాగా మరిగించాలి. ఆపై తర్వాత చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత అందులో అలోవెరా జెల్, కొబ్బరి నూనె కలపాలి. అంతే, బీట్‌రూట్‌తో లిప్ బామ్ సిద్ధం.

మీరు బీట్‌రూట్ లిప్ బామ్ రాసుకుంటే పెదాలకు మంచి రంగు వస్తుంది, పగుళ్లను నివారించవచ్చు. ఈ లిప్ బామ్‌ను ఫ్రిజ్‌లో ఉంచడం ద్వారా ఒక నెల పాటు ఉపయోగించవచ్చు.

**రంగులేని లిప్ బామ్ ఎలా తయారు చేయాలి** : వేడిని తట్టుకోగలిగే ఒక కంటైనర్ కప్పు తీసుకుని అందులో 1 టీస్పూన్ బీస్‌వాక్స్ వేయండి. ఇప్పుడు అర టీస్పూన్ నుటెల్లా వేయాలి. ఇది కలిపిన తర్వాత అందులో కొబ్బరి నూనె వేయాలి. దీని తరువాత, మరొక గిన్నెలో నీటిని మరిగించి, అందులో మిశ్రమం ఉన్న కంటైనర్ గిన్నెను ఉంచాలి (డబల్ బాయిలర్ పద్ధతి ద్వారా). మిశ్రమం బాగా కరిగి, ద్రావణంలాగా మారినపుడు. దీనిని మరొక బాక్స్‌లోకి తీసుకొని చల్లబరిచి, 10 నిమిషాలు ఫ్రీజర్‌లో ఉంచండి. మీ లిప్ బామ్ సిద్ధంగా ఉంది.

# ఇన్‌స్టంట్ చట్నీ



ఉదయన్నే ప్రతి ఇంట్లో మొదలయ్యే హడావుడి అల్పాహారం అదేనండీ బ్రేక్ ఫాస్ట్ కోసమే, ఆకలిగా లేకపోయినా, తినాలని లేకపోయినా సరే పల్లి చట్నీ చూడగానే, అందులోనూ దోశ, ఇడ్లీ, వడలకి పల్లి చట్నీ ఉంది అంటే చాలు ఆకలి అదే వచ్చేస్తుంది పిల్లలకి, పెద్దలకి. మరి అంత రుచికరమైన పల్లిల చట్నీ, ఆదివారం అంటే అంతా ఇంట్లోనే ఉంటారు కాబట్టి తాపీగా చేసుకోవచ్చు.

కానీ అది రోజు అంటే ఇబ్బందే ఒక రకంగా, అందులోనూ జాబ్ చేసే ఆడవాళ్ళు ఉన్న ఇంట్లో అయితే చాలా ఇబ్బందికారంగా ఉంటుంది. ఇటు టిఫిన్లు చేయడం, అటు లంచ్ బాక్స్ కోసం వంటలు, ఈ క్రమంలో ఇంట్లో అల్పాహారం చేయడం అనేది తగ్గుతూ వస్తుంది.

కొంతమందికి టిఫిన్, చట్నీ రెండు చేయడం ఇబ్బందిగా ఉంటుంది. అదే అప్పటికప్పుడు (ఇన్స్టంట్ )తేలికగా, గ్రైండ్ చేయాల్సిన పనిలేకుండా చట్నీ అయితే ఇంట్లో ఎవరైనా చేయవచ్చు. ఆ ఆలోచనతో వచ్చిందే ఇన్స్టంట్ పల్లి చట్నీ పొడి. ఒక్కసారి చేసిపెట్టుకుంటే, నెలరోజులవరకు ఉంటుంది.

అందులోనూ మామూలుగా చేసే చట్నీ రుచితో మరియు తాజాగా చేసిన అనుభూతిని ఇస్తుంది.

**పల్లీలు :** ఒక కప్పు, పుట్నాలు: అరకప్పు, ఎండుమిర్చి : 6-8, జీలకర్ర : అర టీస్పూన్, ఆవాలు : అర టీస్పూన్, వెల్లుల్లి : 10 పాయలు, కరివేపాకు : 2 రెమ్మలు, ఉప్పు : తగినంత

**తాలింపుకు కావలసినవి :-** ఎండుమిర్చి : 3, జీలకర్ర : పావు టీస్పూన్, ఆవాలు : పావు టీస్పూన్, కరివేపాకు : 1 రెమ్మ, పసుపు : చిటికెడు, నూనె : 2 టేబుల్ స్పూన్లు.

తయారీ: కడాయి లేదా నాన్ స్టిక్ పాన్ స్టవ్ పై పెట్టి వేడైన తరువాత పల్లీలు వేసి చిన్న మంట పైన వేయించుకోవాలి.

పల్లీలు దోరగా అయిన తరువాత పుట్నాలు, వెల్లుల్లిపాయలు, ఎండుమిరపకాయలు, జీలకర్ర, ఆవాలు, కరివేపాకు, వేసి కలుపుతూ కరివేపాకు పచ్చిదనం పోయేంతవరకు వేయించుకోవాలి.

చేతితో ఒత్తినపుడు పొడి పొడిగా అయినప్పుడు, స్టవ్ ఆపేసి చల్లపరచుకోవాలి. పల్లీల మిశ్రమం చల్లబడిన తరువాత మిక్సీలో వేసి, పొడిగా చేసుకోవాలి.

తాలింపు కోసం ఒక పెనంలో నూనె పోసి వేడి అయిన తరువాత ఆవాలు, జీలకర్ర, ఎండు మిర్చి, కరివేపాకు బాగా వేగిన తరువాత పసుపు వేసి కలపాలి. స్టవ్ ఆపేసి, ఈ పోపును గ్రైండ్ చేసుకున్న చట్నీ పొడిలో వేసి బాగా కలుపుకోవాలి. ఇందులోనే రుచికి సరిపడా ఉప్పువేసి బాగా కలుపుకుని, గాలి చొరబడని డబ్బాలో పోసి నిలువ చేసుకుంటే నెల రోజుల వరకు తాజాగా ఉంటుంది. మనకు అవసరమైనపుడు, బ్రేక్ ఫాస్ట్ లో ఇడ్లీ, దోశ చేసుకున్నప్పుడు, ఒక గిన్నెలో 4 లేదా 5 స్పూన్ల పొడి తీసుకుని కొద్ది కొద్దిగా నీళ్ళు కలుపుతూ బాగా కలుపుకుంటే చాలా రుచికరమైన ఇన్స్టంట్ చట్నీ రెడీ.

# మల్టిగ్రెయిన్ బిస్కెట్స్



పిల్లలను మీకు ఇష్టమైన చిరుతిండి ఏంటి అని అడిగితే వెంటనే వినిపించే పేరు బిస్కెట్స్. ఎక్కువ శాతం పిల్లలు నో చెప్పకుండా తినే స్నాక్స్ కూడా బిస్కెట్సే. స్కూల్ స్నాక్స్ బాక్స్ ఓపెన్ చేసి చూస్తే 90% అవే కనిపిస్తాయి. ఎందుకంటే పాకెట్ తీసి బాక్స్ లో పెడితే మనకు తేలిక, వాళ్ళు తినను అని మారాం చేయరు.

మరి పిల్లలు ఇంతగా ఇష్టపడే వాటిని ఇంట్లోనే చేసుకోవచ్చు. ఒక పదిహేను నిముషాలు కేటాయించగలిగితే శుభ్రంగా, ఆరోగ్యకరమైన పదార్ధాలతో తేలికగా చేసుకోవచ్చు. మల్టీగ్రైన్ గోధుమపిండి ఆరోగ్యానికి మంచిదే, అలాగే బెల్లం లో పిల్లలకి కావాల్సిన ఐరన్ ఉంటుంది. ఈ రోజుల్లో ఎక్కువమందిలో రక్తహీనత ఉంటుంది. కానీ అది మనం గుర్తించలేకపోతున్నాం. కాబట్టి పిల్లలకి ఇంట్లోనే వారికి ఇష్టమైన బిస్కెట్స్ ని చేసిపెడితే వారు ఆరోగ్యంగా ఉంటారు. మనకు అవి ఎలా చేశారో అన్న టెన్షన్ ఉండదు. ఈ మల్టిగ్రైన్ బిస్కట్స్ చాలా రుచికరంగా ఉంటాయి. ఇంకెందుకు ఆలస్యం ఎలా చేయాలో చూద్దాం పదండి.

మల్టిగ్రైన్ గోధుమ పిండి : రెండు కప్పులు, తరిగిన బెల్లం - ఒక కప్పు, ఉప్పు : చిటికెడు, నీరు : తగినంత, యాలకుల పొడి : పావుస్పూన్, నూనె : వేయించడానికి సరిపడా.

ఒక గిన్నెలో తరిగిన బెల్లం వేసి కొంచెం నీరు పోసి బెల్లం కరిగేంతవరకు వేడిచేయాలి.

ఒక వెడల్పాటి పాత్రలో పిండి తీసుకుని అందులో ఉప్పువేసి కలపాలి. తరువాత కరిగిన బెల్లం నీటిని పోసి చపాతీ పిండిలా కలుపుకోవాలి. పదినిముషాల తరువాత చిన్న ఉండలుగా చేసుకుని ఒక్కో ఉండని చపాతీలా చేసుకుని, చాకు తో అడ్డంగా నిలువుగా, డైమండ్ ఆకారంలో కట్ చేసుకోవాలి. ఒక సన్నని తీగలాంటిది తీసుకొని ఆ డైమండ్స్ మధ్యలో చిల్లులు పెట్టుకోవాలి (క్రాక్‌జాక్ బిస్కట్ లా) .

కడాయి లో నూనె పోసి వేడయ్యాక కట్ చేసి పెట్టుకున్న వాటిని వేసి గోధుమ రంగులోకి వచ్చేవరకు వేయించుకుంటే ఆరోగ్యకరమైన బిస్కెట్లు రెడీ.

ఇవి వారం రోజులవరకు నిలువ ఉంటాయి. ఈ బిస్కెట్లని పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు అందరు ఇష్టంగా తింటారు.

# బీట్‌రూట్ దోశ



మనం రోజు తినే అల్పాహారం అదేనండీ బ్రేకఫాస్ట్ బోర్ కొట్టినపుడు లేదా పిల్లలు ఎప్పుడు ఇదే దోశ వేరే ఏమైనా చేయొచ్చుకదా అన్నప్పుడు కొంచెం కొత్తగా, అందులోనూ ఆరోగ్యకరమైన బీట్రూట్ దోశ వేసి మీ కుటుంబ సభ్యులను ఆశ్చర్యపరచండి.

రెగ్యులర్‌గా అయితే ఇలా ఇంట్లో టిఫిన్ బోర్ అనగానే బయటనుండి తెచ్చుకుంటారు. కానీ ఇంట్లో చేసిన తృప్తి రాదు. అదెలా చేశారో అన్న అనుమానాలు ఉంటాయి. అదే మన ఇంట్లో చేసుకుంటే మన రోజువారీ ఖర్చుతోనే వెరైటీ మరియు టేస్టీ టిఫిన్ అందరు తినవచ్చు.


బీట్రూట్ చాలా ఆరోగ్యకరమైనది. ఐరన్ ఎక్కువగా ఉంటుంది. పిల్లలు తినకపోతే వాళ్ళకి నచ్చేట్టుగా పెట్టాలే తప్ప, తినడం లేదుకదా అని వదిలేయకూడదు. పిల్లలు కంటికి నచ్చితే తినడానికి ఇష్టపడుతారు. వాళ్ళకి నచ్చే దోశనే కలర్ ఫుల్‌గా పెట్టండి.

**కావల్సినవి:** బీట్రూ ట్ : 1 పెద్దది, దోశ పిండి : తగినంత, అల్లం ముక్క : చిన్నది, వెల్లుల్లి - 10 పాయలు, జీలకర్ర : 1 టీస్పూన్, పచ్చిమిర్చి : 4, ఉప్పు : తగినంత, నూనె / నెయ్యి : తగినంత, తరిగిన పుదీనా : కొద్దిగా

ముందుగా బీట్రూ ట్‌ని కడిగి చిన్న ముక్కలుగా తరిగి మిక్సీ జార్లో వేసి, అందులోనే పచ్చి మిర్చి, జీలకర్ర, అల్లం, వెల్లుల్లి పాయలు, పుదీన, ఉప్పు వేసి ప్యూరిలా గ్రైండ్ చేసుకోవాలి. అవసరమైతే కొన్ని నీళ్ళు కలుపుకోవచ్చు.

ఇప్పుడు దోశపిండిలో గ్రైండ్ చేసుకున్న ప్యూరిని వేసుకుని బాగా కలుపుకోవాలి. పిండి ఎర్రనిరంగులో ఆకర్షణీయంగా మారుతుంది. దోశ పెనం మీద కొంచెం నూనె వేసి సగం కట్ చేసిన ఉల్లిపాయతో రుద్దాలి. ఇలా చేయడం వల్ల దోశలు పెనానికి అంటుకోకుండా చక్కగా వస్తాయి. ఇప్పుడు మంటను హై లో పెట్టి, గరిటెతో దోశపిండి వేసి గుండ్రంగా తిప్పుతూ పెనం అంతా పరుచుకునేట్టు చేయాలి. దోశ చుట్టూ నూనె కానీ నెయ్యి కానీ వేసుకోవాలి. నూనె వేసిన తరువాత మూతపెట్టి, రెండు నిముషాల తరువాత దోశను మడిచి ప్లేట్ లో పెట్టి మీకు నచ్చిన చట్నీతో ఆస్వాదించండి.ఈ బీట్రూట్ దోశలను పుదీనా చట్నీతో కానీ పల్లిల చట్నీతో కానీ వేడి వేడిగా తింటే చాలా రుచికరంగా ఉంటాయి.

# చుండ్రు అంటువ్యాధా? తలపై మాత్రమే వస్తుందా?



చుండ్రు.. చాలా మంది వేధించే సమస్య. ఆడ, మగ అని తేడా లేకుండా చాలా మంది చుండ్రుతో ఇబ్బంది పడుతుంటారు. చుండ్రు ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే సమస్య కాదు. కానీ, ఈ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. జుట్టు ముట్టుకున్నా భుజాలపై చుండ్రు పడి అవస్థ పడతారు.

చుండ్రు గురించి చాలా మంది తప్పుగా అనుకుంటారు. సరైన శుభ్రత లేకపోవడం, చుండ్రు ఒకరి నుంచి ఒకరికి వస్తుందని, చుండ్రు వల్ల జుట్టు రాలుతుందని చాలా మంది అనుకుంటారు. మరి అవి అపోహలా, నిజాలా అనేది ఇప్పుడు చూద్దాం.

1. పరిశుభ్రత సరిగ్గా లేకపోతే చుండ్రు వస్తుంది. క్రమం తప్పకుండా జుట్టుకు షాంపూ పెట్టుకోవడం వల్ల చుండ్రును అదుపులో ఉంచుకోవచ్చు. క్రమం తప్పకుండా జుట్టు కడుక్కోవడం వల్ల జుట్టుకు మంచి పరిశుభ్రత లభిస్తుంది. అయితే చుండ్రు రావడానికి చాలా కారణాలు ఉంటాయి. చుండ్రు రావడానికి జుట్టుకు వాడే నూనె కూడా ఓ కారణం అవుతుంది.

2. చుండ్రు తలపై మాత్రమే వస్తుంది అనుకోవడానికి వీలులేదు. తలపై చుండ్రు రావడానికి చాలా అవకాశం ఉంటుంది. అయితే తలపై ఒక్క చోట మాత్రమే చుండ్రు వస్తుంది అనుకోవడం పొరపాటే. చాలా మందికి తలపై చుండ్రు విపరీతంగా వస్తుంది. కొంత మంది వ్యక్తుల్లో కనుబొమ్మలు, చెవులు, ముక్కు చుట్టు కూడా చర్మం నుంచి పొలుసుగా రావడం జరుగుతుంది. ఇది కూడా చుండ్రు అని చాలా మందికి తెలియదు.

3. చుండ్రు అంటువ్యాధి: చుండ్రు అనేది ఒకరి నుంచి ఒకరికి వస్తుందని, ఇద్దరు వ్యక్తుల జుట్లు తగిలినప్పుడు చుండ్రు వ్యాపిస్తుందని చాలా మంది అనుకుంటారు. చుండ్రుకు దారితీసే ఫంగల్ బ్యాక్టీరియా ప్రతి ఒక్కరి తలపై ఉంటుంది. అయితే అది వివిధ కారణాల వల్ల ఎక్కువై చుండ్రుగా మారి బయటకు కనిపిస్తుంటుంది.

**4. చుండ్రు వల్ల జుట్టు రాలుతుంది**: జుట్టు రాలడానికి చుండ్రు దారి తీస్తుందని అనుకుంటారు చాలా మంది. నెత్తిపై చుండ్రు చికాకు తెప్పిస్తుంది. దీని వల్ల గోకడం లాంటివి చేసినప్పుడు జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. అలా జుట్టు ఊడిపోతుంది తప్ప చుండ్రు వల్ల జుట్టు రాలడం జరగదు. జుట్టు రాలడానికి ప్రధాన కారణం ఆందోళన, పోషకాలు అందకపోవడం, అనారోగ్య సమస్యలు, కొన్ని రకాల మందుల వల్ల జుట్టు రాలుతుంది.

**5. చుండ్రు, పొడి స్కాల్ప్ రెండూ ఒకటే**: చుండ్రు, పొడి స్కాల్ప్ రెండూ చూడటానికి ఒకేలా ఉంటాయి. కానీ చుండ్రు సాధారణంగా లేత పసుపు, తెలుపు రంగులో ఉండే పెద్ద జిడ్డుగల ఫ్లేక్స్ లా ఉంటాయి. చుండ్రు వల్ల దురద, జిడ్డు, పొలుసులు వస్తుంటాయి. పొడి స్కాల్ప్ వల్ల వచ్చే ఫ్లేక్స్ చాలా చిన్నగా ఉంటాయి. పొడి చర్మం ఇతర శరీర భాగాలపైనా కనిపిస్తుంటుంది. దీని వల్ల నెత్తిపై కూడా పొడిగా ఉందని అనుకోవచ్చు. అయితే దీనిని గుర్తించడం కొద్దిగా కష్టం. వైద్యులు మాత్రం పరీక్షించి గుర్తించగలుగుతారు.

# ఈ 10 ఆహారాలను పొరపాటున కూడా ఫ్రిజ్‌లో పెట్టొద్దు



వేసవి కాలంలో ఆహారాలు, కూరగాయలు చాలా త్వరగా పాడైపోతాయి. అవి పాడవకుండా ఉండేందుకు చాలా మంది వాటిని ఫ్రిజ్‌లో పెడతారు. అయితే, కొన్ని పదార్థాలు, కూరగాయలను ఫ్రిజ్‌లో పెట్టకూడదని తెలుసా? అవి ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తరువాత తినడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఫ్రిజ్‌లో నిల్వ చేయకూడని 10 పదార్థాలేంటో ఇవాళ మనం తెలుసుకుందాం.

**చపాతీ, రొట్టెలు, బ్రెడ్ :** బ్రెడ్, రొట్టెలు, చపాతీలు ఫ్రిజ్‌లో నిల్వ చేయకూడదు. ఫ్రిజ్‌లో వాటిని నిల్వ చేయడం వల్ల అవి త్వరగా పాడైపోతాయి. గట్టిగా అవుతాయి.

**టొమాటో :** టొమాటోలను అన్ని రకాల వంటలలో ఉపయోగిస్తారు. అయితే వాటిని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల రుచి, ఆకృతి రెండూ పాడైపోతాయి.

**తేనె:** తేనెను ఉపయోగించిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో పెట్టకూడదు. ఎందుకంటే అది ఘనీభవిస్తుంది. దానిలో స్ఫటికాలు ఏర్పడతాయి.

**పుచ్చకాయ:** పుచ్చకాయ తినేందుకు ఇష్టపడని వారు ఉండరు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ ఫ్రిజ్‌లో పెట్టకూడదు. దీన్ని ఫ్రిజ్‌లో ఉంచడం వలన అందులోని యాంటీఆక్సిడెంట్లు నశిస్తాయి. అంతేకాదు, రంగు, రుచి కూడా మారుతుంది.

**బంగాళదుంప:** బంగాళదుంపలను పొరపాటున కూడా ఫ్రిజ్‌లో పెట్టకూడదు. బంగాళదుంపలలో స్టార్చ్ ఉంటుంది. వాటిని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల చక్కెర పరిమాణం పెరుగుతుంది.

**ఉల్లిపాయ:** ఉల్లిపాయను ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల తేమ చాలా త్వరగా గ్రహించి చెడిపోతాయి.


**వెల్లుల్లి:** వెల్లుల్లిని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల అది మొలకెత్తుతుంది. దాని రుచి కూడా మారుతుంది. అందుకే వెల్లుల్లిని ఎప్పుడూ ఫ్రిజ్‌లో ఉంచకూడదు.

**అరటి వండు:** అరటి వండును ఫ్రిజ్‌లో ఎప్పుడూ ఉంచకూడదు. ఎందుకంటే దాని రంగు, ఆకృతి, రుచి త్వరగా చెడిపోతుంది. అరటిపండు బయటి నుండి నల్లగా మారుతుంది.

**కాఫీ:** కాఫీని కూడా ఫ్రిజ్‌లో ఉంచకూడదు. అది ఫ్రిజ్‌లోని తేమను గ్రహించి గట్టిపడుతుంది. కాఫీ రుచి కూడా క్షీణిస్తుంది.

**ఆలివ్ నూనె :** ఆలివ్ నూనెను ఫ్రిజ్‌లో పెట్టొద్దు. అది గట్టిపడుతుంది. దానిలో స్ఫటికాలు ఏర్పడతాయి.

# చిన్న వయస్సులో దంతాలు బలహీనంగా ఉన్నాయా?



ప్రస్తుతం చాలా మంది చిన్న వయసులోనే పంటి నొప్పి సమస్యను ఎదుర్కొంటున్నారు. మీరు 20, 30 సంవత్సరాల మధ్య ఉన్నప్పటికీ, మీరు మీ దంతాలలో నొప్పి లేదా అసౌకర్యాన్ని అనుభవిస్తున్నప్పటికీ, దానిని అస్సలు విస్మరించవద్దని నిపుణులు..

ప్రస్తుతం చాలా మంది చిన్న వయసులోనే పంటి నొప్పి సమస్యను ఎదుర్కొంటున్నారు. మీరు 20, 30 సంవత్సరాల మధ్య ఉన్నప్పటికీ, మీరు మీ దంతాలలో నొప్పి లేదా అసౌకర్యాన్ని అనుభవిస్తున్నప్పటికీ, దానిని అస్సలు విస్మరించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. మీ శరీరంలో విటమిన్ డి లోపించిందనడానికి ఇవి సంకేతాలు. దంతాలకు ఎముక మద్దతు ఇస్తుంది. ఎముకలు బలహీనపడినా లేదా చిగుళ్లలో సమస్య లేదా ఇన్ఫెక్షన్ ఏర్పడినా అది దంతాలపై ప్రభావం చూపుతుంది. చిగుళ్ల ఇన్ఫెక్షన్, ఎముకలు బలహీనపడటం అన్నీ మన దంతాల ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ఇది సాధారణంగా విటమిన్ డి లోపం వల్ల వస్తుంది. కొన్ని సందర్భాల్లో పేద నోటి ఆరోగ్యం కూడా ప్రజల దంతాలను బలహీనపరుస్తుంది.

దంతాల సంరక్షణ ఎలా ? సీనియర్ వైద్యుల అభిప్రాయం ప్రకారం మంచి దంతాలు ఆరోగ్యానికి, మీ నోటి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అందుకోసం క్రమం తప్పకుండా దంతాలను శుభ్రం చేసుకోవడం, క్రమం తప్పకుండా చెకప్‌లు చేసుకోవడం అవసరం. అంతే కాదు మంచి దంతాల కోసం ఎముకలు కూడా దృఢంగా ఉండాలి. దీని కోసం శరీరానికి తగినంత విటమిన్-డి ఉండాలి. మీ దంతాలు బలహీనంగా అనిపిస్తే లేదా అలా కదులుతున్నట్లయితే మీ శరీరంలో విటమిన్- డి ఉందో లేదో ఖచ్చితంగా చెకప్ చేసుకోవాలి. విటమిన్-డి తక్కువగా ఉంటే ఈ లోపం మీ దంతాలు బలహీనపడటానికి కారణమవుతుందని స్పష్టంగా తెలుస్తుంది. పట్టణ ప్రాంతాల్లో నివసించే చాలా మంది వ్యక్తులు విటమిన్-డి లోపాన్ని ఎదుర్కొంటారు. ఇది వారి దంత ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. అటువంటప్పుడు విటమిన్ చెక్‌తో పాటు శరీరానికి తగినంత కాల్షియం అందుతుందా లేదా అనేది పరీక్షించుకోండి.

# పొద్దున్నే పలకరింపుతోనే ప్రజల మనసును తెలుసుకుంటున్నా జోగారావు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సాధారణ ఎన్నికల సమరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెండవసారి విజయం సాధించడమే లక్ష్యంగా ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో మళ్లీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మన ప్రాంతాన్ని, రాష్ట్రాన్ని మరింత సుభిక్షంగా అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో పేద ప్రజలందరికీ మరెన్నో ప్రయోజనాలు చేకూరుస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా దండగ మరింత భరోసాని ఇవ్వాలని సంకల్పంతో ఎన్నికల ప్రచారంను తనదైన శైలిలో ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు మళ్లీ పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గం స్థానం నుంచి రెండవసారి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నేపథ్యంలో గత 5 ఏళ్లుగా తాను ఏప్పుడు తిరిగాడే అనునిత్యం ప్రజలతో మమేకం అయ్యే తన పల్లె ప్రజలను పొద్దున్నే కలుసుకొని వారందరికీ మేలు చేసిన ప్రభుత్వానికి మళ్లీ అండగా నిలిచి మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలందరూ తప్పక ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ మన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసుకునేందుకు అందరి సహాయ సహకారాలు తోడ్పాటున అందించాలని గడప గడపనా పేరుపేరునా ప్రజలను కలుసుకొని వారి ఆశీర్వాదములు తీసుకొని ప్రజాక్షేత్రంలో తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని చేపడుతూ ముందుకు దూసుకు పోతున్నారు మన శాసనసభ్యులు అలజంగి జోగారావు ఈనాటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉదయం ఐదు గంటలకే ప్రారంభమై సీతానగరం మండలంలో గల అంటిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిన ఆయన గ్రామంలో ప్రజలను గడప గడపకు వెళ్లి కలుసుకొని వారికి ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని అనాడు ఒక్కసారి ఓటేసిన ఫలితంగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే కాకుండా ఏటువంటి లంచాలు లేని, పక్షపాతం లేని నిస్వార్థ పాలను అందించి అందరిని ఒకేలా చూసిన మన ప్రభుత్వాన్ని మళ్ళీ తెచ్చుకునేందుకు అందరూ ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రణు వేసి అఖండ మెజారిటీని అందించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి రహిత జిల్లా లక్ష్యం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బగాది జగన్నాథ రావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను ఆదివారం ఎన్ జి ఓ హెూమ్ లో నిర్వహించారు. క్షయ వ్యాధిని గుర్తించిన రాక్ చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ అంటు వ్యాధి అని, క్షయ బాధితుడు దగ్గిన, తుమ్మినా గాలి ద్వారా క్రిములు వ్యాపించి ఇతరులకు సోకుతుందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, కఫం, జ్వరం ఉండటం, బరువు తగ్గటం, ఆకలి తగ్గటం, ఉమ్మిలో రక్తం పడడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా కఫం పరీక్షలు, ఎక్స్ రే, సిబినాట్, ఆర్ టి పి సి ఆర్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని చెప్పారు. ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. క్రమం తప్పకుండా మందులు వాడకపోతే మొండి క్షయగా మారే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. మొండి క్షయగా మారినా ప్రభుత్వం 21 నెలల పాటు రూ.2 లక్షల విలువ చేసే మందులు ఉచితంగా అందిస్తుందని ఆయన వివరించారు. ప్రజల్లో వ్యాధి లక్షణాలు విస్తృతంగా తెలియజేయాలని ఆయన సూచించారు. దేశంలో ప్రతి ఏడాది లక్ష మంది ప్రజలకు సమారు 200 నుండి 215 మంది క్షయవ్యాధికి గురి అవుతున్నారని చెప్పారు. ఏడాదికి 3 నుండి 3.5 లక్షల వరకు మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. మరణాలు నియంత్రించుటకు ప్రభుత్వం వివిధ రకాలుగా అరోగ్య కారక్రములు చేపట్టిందని వెల్లడించారు. జిల్లాలో 43 డిజిగ్నేటేడ్ మైక్రోస్కోప్ సెంటర్లు, 7 టిబి యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో 2023 జనవరి నుండి డిసెంబరు వరకు 1818 మందికి పాజిటివ్ గా గుర్తించడం జరిగిందన్నారు. అందులో 911 మందికి చికిత్స పూర్తి చేయడం జరిగిందన్నారు. జనవరి 2024 నుండి ఇప్పటి వరకు 230 మందిని గుర్తించి వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. 98.3% మందికి క్షయ వ్యాధి నుండి విముక్తి కలిగించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 16 పంచాయితీలను క్షయ రహిత పంచాయతీలుగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన చెప్పారు. క్షయ వ్యాధి మందులు తీసుకుంటున్న వారికి నెలకు రూ .500/- చొప్పున ఆరు నెలలకు మొత్తం మూడు వేలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. క్షయ బాధితులను దత్తత తీసుకున్న వ్యక్తులు అందిస్తున్న రూ.700/- తో పౌష్టిక ఆహారం కిట్లు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పౌష్టిక ఆహారం అందించుటకు ముందుకు వచ్చే దాతలు జిల్లా క్షయ నివారణ అధికారి వద్ద వివరాలు నమోదు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం జిల్లాలో ఏడు వందల మంది పౌష్టిక ఆహారం కిట్లు పొందుతున్నారని ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే వారిలో కనీసం 10 నుండి 15 శాతం వరకు కఫ పరీక్షలు చేయాలని ఆదేశించామని ఆయన చెప్పారు. ఏ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలు క్షయరోగులను పరామర్శించి, మందులు వేసుకుంటున్నారో లేదో గమనించడమే కాకుండా ప్రతి రెండు నెలలకు ఒకసారి "కఫ" పరీక్షకు పంపించాలని సూచించామని చెప్పారు. మందులు వాడు రోగులకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స పొందాలని కోరారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సరైన అవగాహన కల్పించాలని తద్వారా సామాజిక,మానసిక, ఆర్థిక ఒత్తిడి నుండి దూరం చేయవచ్చని తెలిపారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా వై వివేక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది బాగా పనిచేయడం వల్ల క్షయ వ్యాధి కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని అన్నారు. క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేసి పూర్తిగా తరిమికొట్టాలని కోరారు. ఈ సందర్భంగా క్షయ అవగాహన కరపత్రాన్ని విడుదల చేశారు. మంచి సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. క్షయ వ్యాధి విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చక్కటి సేవలు అందిస్తూ జిల్లాను ఆరోగ్య మార్గంలో తీసుకు వెలుతున్నందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా జగన్నాథ రావుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా వివేక్ దుస్సాలువతో సత్కరించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా శివ శంకర్, ప్రోగ్రాం అధికారి డా ఎం వినోద్, ఛాతీ వైద్య నిపుణులు డా నల్లా దుర్గా ప్రసాద్, డి ఎల్ ఏ టి ఓ డా.ఎన్ ఎం కె తిరుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణంలో 27న ప్రచార శంఖం పూరిద్దాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజకవర్గంలో వైసిపి ఎలక్షన్ ప్రచార శంఖం ఈనెల 27వ తేదీ బుధవారం మోగించనున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. బుధవారం శ్రీ వినాయకుని రోజున ఆనవాయితీ ప్రకారం 35వ వార్డు పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ ఆలయం నుండి ఎలక్షన్ ప్రచారం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర వైసిపి ఇంచార్జ్ పెద్దలు, రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, బొత్స ఝాన్సీ హాజరు కానున్నారు. ఈ మేరకు అశిల్ మెట్ట ఎమ్మెల్యే కార్యాలయం లో దక్షణ పార్టీ శ్రేణులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఎలక్షన్ ప్రచార కార్యక్రమానికి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. 35 వార్డులో వైసీపీ అధ్యక్షుడు కనకారెడ్డి నేతృత్వంలో అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ప్రచారం ప్రారంభిస్తామన్నారు. అలాగే వార్డుకి మూడు రోజులు చొప్పున 14 వార్డులు భారీ ప్రచార కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ముఖ్యంగా యువతని భాగస్వాములు చేస్తూ బైక్ ర్యాలీ ప్రతి వార్డులో ఘనంగా జరుగుతాయన్నారు. తన ప్రచారంతోపాటు వార్డు కార్పొరేటర్లు, అధ్యక్షులు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం కొనసాగుతాయి అన్నారు. మే 10వ తేదీ వరకు దక్షిణ నియోజకవర్గం అన్ని వార్డులలో ప్రచారం విస్తృతంగా జరుగుతాయన్నారు. జగన్మోహన్ రెడ్డి చూపిన బాటలో ఐదేళ్లు నిత్యం ప్రజలతోనే ఉన్నామన్నారు.

ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు పరిష్కారం, వారంలో 40 పేషెంట్లను కలిసి ఆర్థిక సాయంతో పాటు భరోసా కల్పించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం ప్రజలకు చేరువ చేశామన్నారు. ఓటు అడిగే హక్కు మనకి మాత్రమే ఉందని, ఇప్పటికే తటస్థంగా ఉన్న కుల సంఘాలు నాయకులతో కలిస్తే వారు చూపించే ఆప్యాయత పలకరింపు చూస్తే కొండంత ధైర్యాన్ని ఇచ్చాయన్నారు. వైసీపీ 175 నియోజకవర్గాల్లో గెలుపులో మొట్టమొదటి స్థానంలో నిలిచేది దక్షిణం నియోజకవర్గం అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ శ్రేణులు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పేడాడ రమణికుమారి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం విశాఖపట్టణం 89వార్డులో విశాఖ ఎంపీ అభ్యర్థి డా. బొత్స ఝాన్సీ లక్ష్మికి, వైసిపి విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌కి మద్దతుగా యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు పేడాడ రమణికుమారి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 89వార్డు పరిధిలో ఆదర్శ నగర్ ఇంటింటా ప్రచారం చేసారు.ఈమేరకు ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు.రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 89 వార్డు అధ్యక్షులు ఐతం శెట్టి గోపి, వార్డు ఇన్చార్జి దొడ్డి కిరణ్ గారు,జే సి ఎస్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఆళ్ల పైడ్రాజు మరియు సీనియర్ నాయకులు మల్ల శీను రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు,రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,బూత్ కన్వీనర్లు & సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ని నిర్వీర్యం చేయాలని కుయుక్తులు పన్నుతున్న మోదీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం డాబాగార్డెన్స్ విజేఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రియాంక దండి మాట్లాడుతూ దేశంలో నియంత పాలన నడుస్తోందని, నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్ నిలిపివేయడమే అందుకు నిదర్శనం అని ఆమె అన్నారు.కేంద్ర విచారణ సంస్థలైన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, సిబిఐ వంటి సంస్థలను పావుగా వాడుకొని వ్యాపార వేతల మీద ప్రయోగించి ఎలక్టరల్ బాండ్స్ రూపంలో బీజేపీ పార్టీకి నిధులు అక్రమంగా సమకూర్చుకుంటోందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్లి సక్రమ మార్గంలో విరాళం ద్వారా సేకరిస్తున్న పార్టీ బ్యాంకు ఖాతాను నిలిపి వేయడం దుర్మార్గ చర్య అని,ఇది రామరాజ్యమా, రౌడీ రాజ్యమా,1993-94 సంవత్సరానికి సంబంధించి ఐటీ శాఖ నుండి నోటీసులు ఇప్పుడు పంపుతారు,2018-19 సంవత్సరంలో 45 రోజులు ఐటీ రిటర్న్ లేట్ అయిందని 210 కోట్లు అపరాధ రుసుము వేశారు, జ్యూడిషల్ లో ఈ అంశం ఉన్నపుడు రాజ్యాంగ విరుద్ధంగా కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుండి 65 కోట్లు అక్రమంగా ఐటీ శాఖ తీసారని, ఐటీ శాఖ చట్టం ప్రకారం 10 లక్షలకు మించి అపరాధ రుసుము వేయరాదని ఆమె అన్నారు.రాష్ట్రాల ముఖ్యమంత్రులను, బీజేపీ కి వ్యతిరేకంగా పోరాడే నాయకులను కక్ష కట్టి ఈడి, సిబిఐని ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని, బీజేపీకి ఎన్నికలలో కాంగ్రెస్ న్యాయంగా ఎదురుకునే దమ్ము లేక ఇలా కుయుక్తులు పన్నుతోందని, ఏ సంస్థ అయిన తమ లాభం నుండి 7.5 శాతం మాత్రమే విరాళాలు ఇవ్వగలదని కాని దాదాపు 15 కంపెనీలపై ఈడి, సిబిఐ, ఐటీ దాడులు జరిగాక సుమారు 15 కంపెనీలు బీజేపీకి ఎలక్టరల్ బాండ్స్ రూపంలో సమర్పించాయని, నష్టాలలో నడుస్తున్న చాలా కంపెనీలు విరాళాలు ఇచ్చాయి, నష్టాలలో నడుస్తున్న సంస్థలకు అది ఎలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు,బీజేపీకి భయపడి తప్పని సరి పరిస్థితులలో ఇస్తున్నాయని,ఈ దేశంలో అత్యధిక ఎలక్టరల్ బాండ్స్ పొందిన పార్టీ బీజేపీ మాత్రమేనేనని వ్యాపార వేతలను భయపెట్టి వేల కోట్లు బాండ్ల రూపంలో బీజేపీ వెనకేసుకుందని,బాండ్ల వివరాల విషయంలో స్టేట్ బ్యాంకుకి దేశ అత్యున్నత ధర్మశానం మొట్టికాయలు పెట్టడం ద్వారా బీజేపీ వ్యవస్థలను ఎంత కలుషితం చేసిందో అర్థమవుతోందని ప్రియాంక అన్నారు, ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న బీజేపీ మరియు ఆ పార్టీతో చేతులు కలిపిన ప్రాంతీయ పార్టీలకు ఈ ఎన్నికలలో గోడి కట్టి, కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకురావాలని ఆమె ప్రజలకు పులుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్జపర్తి శ్రీనివాం మాట్లాడుతూ కాంగ్రెస్ ఈ దేశంలో శక్తీవంతమైన పార్టీ అని, వచ్చే ఎన్నికలలో నిలువరించే ప్రయత్నంలో భాగంగా దొంగ దారులలో ప్రయత్నాలు మొదలు పెట్టిందని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ తో కూడిన ఇండియా కూటమి అధికారంలోకి రాకుండ ఎవరు అడ్డుకోలేరని ఆయన అన్నారు.

మరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఈ దేశానికి స్వాతంత్రం రావడంలో కీలక పాత్ర పోషించిందని, కరోనా సమయంలో, డెమోనిటేషన్, జిఎస్ టి విధానాలు తీసుకువచ్చి ప్రజలను బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని, ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు.

పార్టీ సీనియర్ నాయకులు పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ మోదీ, అమితషా ఇద్దరు హిట్లర్, మోనార్క్, సద్దాం హుస్సేన్,కిమ్ములలా మారారని వీరిని ఓడించి ఇంటికి పంపాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి పూసపాటి రాజవంశీయులు పూసపాటి ఆనంద గజపతి రాజు వర్ధంతి



పూసపాటి ఆనంద గజపతి రాజు విజయనగరం పూసపాటి రాజవంశీయుడు, మాజీ మంత్రి, మాన్సాస్ ట్రస్టు చైర్మన్ గా చేశారు . ఆయన 1950 జూలై17న విజయనగరం మహారాజు పి.వి.జి.రాజు, కుసుమగజపతి ప్రథమ సంతానంగా జన్మించారు. ఆయన సోదరుడు అశోక్ గజపతి రాజు, సోదరి సునీతాదేవి. ఆయన గ్వాలియర్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, మద్రాస్ లయోలా కళాశాల, అమెరికా స్టెట్సన్ వర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీల్లో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. హ్యూమనిస్టిక్ స్టడీస్ అంశంలో అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన ఇంటర్ అమెరికన్ యూనివర్సిటీ 2003లో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 2009లో ఆంధ్రా వర్సిటీ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్నారు.

ఆయన 1983 లో తెలుగు దేశం పార్టీలో చేరి రాజకీయ రంగప్రవేశం చేసారు. 1983 శాసనసభ సభ్యునిగా భీమునిపట్నం శాసనసభ నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు మంత్రిగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు. ఆయన సోదరుడు కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు. ఆయన మొదట భీమిలి శాసన సభ సభ్యునిగా ఎన్నికయ్యారు. నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో ఆయన విద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. 1984లో టీడీపీ తరఫున బొబ్బిలి ఎంపీగా విజయం సాధించారు. తర్వాత ఎన్టీఆర్‌తో విభేదించి కాంగ్రెస్‌లో చేరారు. 1989 ఎన్నికల్లో బొబ్బిలి లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయారు. 1991 ఎన్నికల్లో గెలుపొందారు. 1996, 1998 ఎన్నికల్లో విశాఖపట్నం లోక్‌సభకు పోటీ చేసి ఓడారు. విలువలు తగ్గిన రాజకీయాల్లో ఉండలేనంటూ 1998 నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు . ఆయన 'రాజకీయ అర్థశాస్త్రంలో దారితప్పిన ఆలోచనలు' అనే పుస్తకాన్ని 2014లో రాశారు. ఆయన తన తండ్రి పి.వి.జి.రాజు మరణం (1995) తర్వాత విజయనగరం విద్యా సంస్థైన మాన్సాస్ ట్రస్టుకు చైర్మన్‌గా నియమితులైనారు ఆనందగజపతి. సింహాచలం, రామతీర్థం, అరసవిల్లి, శ్రీకూర్మం, విజయనగరం పైడితల్లమ్మ తదితర 108 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా వ్యవహరించారు. 1972లో ఆనంద గజపతిరాజుకు ఉమతో వివాహం జరిగింది. వీరికిద్దరు కుమార్తెలు. ఆ తర్వాత వారిద్దరూ విడిపోయారు. 1999లో సుధను ద్వితీయ వివాహం చేసుకున్నారు. వీరికొక కుమార్తె. ఆయనకు ఛాతీలో తీవ్ర నొప్పి రావడంతో చికిత్స పొందుతూ మార్చి 26 2016 ఉదయం 8.30 గంటల సమయంలో ఆయన తుదిశ్వాస విడిచారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
సెల్ : 9490833108.

## బిజెపీ ఒడిలో పలువురు చేరిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 44వ వార్డులో దుర్గారావు అలియాస్ ఏ.డి.ఆర్ అధ్వర్యంలో యూత్ పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరారు.విష్ణు కుమార్ రాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరిన్ని చేరికలు చేర్పించి రాబోయే ఉత్తర నియోజకవర్గంలో గెలుపుకు కృషి చేసామని దుర్గారావు విష్ణుకుమార్ రాజుకి తెలియజేశారు. ఇందులో భాగంగా అనిల్, సూర్యా ప్రకాష్, శ్యామ్, రమేష్,సతీష్, రాఘవా, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రచయితల సంఘం ఆధ్వర్యంలో బహు గ్రంథావిష్కరణలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ రచయితల సంఘం ఆధ్వర్యంలో విశాఖ పౌర గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ ఉత్తమ హిందీ అనువాద పురస్కార గ్రహీత పారనంది నిర్మల అనువదించిన 12 పుస్తకాలని ఆచార్యవి.బాలమోహన్ దాస్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీ వేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొన్నారు. అడపారామకృష్ణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఇనాక్ రచించిన పై మెట్టు నవల, మాస్క్ కవితా సంపుటిని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల హిందీ విభాగాధ్యక్షులు డాక్టర్ పీకే జయలక్ష్మి సమీక్షించారు. నిర్మల హిందీ అనువాదంలో అందె వేసిన చేయి అని పేర్కొంటూ కొన్ని హిందీ పంక్తులని ఉటంకిస్తూ మూల రచయిత భావాలని ఏ మాత్రం తగ్గించకుండా హిందీ భాషలో అద్భుతంగా తర్జుమా చేసారని వివరించారు.అనంతరం కొలకలూరి ఇనాక్ అడపా రామకృష్ణలు శాలువా,జ్ఞాపికతో డా.పీకే జయలక్ష్మిని సన్మానించారు.

## నీలాపు మురళి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 22వ వార్డు మంగాపురం కాలనీ, ప్రాంతానికి చెందిన నీలాపు మురళి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అవడం జరిగింది, ఆస్పత్రి చికిత్స నేపథ్యంలో ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేయడం జరిగింది 22వ వార్డు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీతల గోవింద్ 65 వేలు చెక్కును అందజేశారు.

## మద్దిలపాలెం 22 వార్డులో కోట్ల రూపాయల అక్రమ నిర్మాణాలకు సి/ఓ అడ్రస్‌గా మారిన మిస్టర్ అసత్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మద్దిలపాలెం 22వ వార్డులో రోజురోజుకీ అక్రమ నిర్మాణాల దందా మాఫియా లాగా ఆకాశాన్ని అంటుకుంటుంది రోజువారి కూలీ స్థాయి నుంచి కోట్లు అక్రమ నిర్మాణాలు చేస్తున్న అసత్యం మేస్త్రి ఈ అక్రమ నిర్మాణాలను స్థానిక కార్పొరేటర్ తన యొక్క స్నేహితుడు అని చెప్పుకొని అసత్యం మేస్త్రి కోట్లు విలువైన ఆస్తులను కూడబెట్టుకుంటున్నాడు అదే క్రమంలో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారిని మేడంకు అధిక మొత్తంలో లంచాలు ఇస్తూ అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని సమాచారం మేడం కు అండదండగా నిలుస్తున్న సచివాలయం ప్లానింగ్ సెక్రటరీస్ అదే గ్రామంలో డివియేషన్లో ఉన్న స్థలాలను సైతం అపార్ట్మెంట్లో గ్రూప్ హౌస్ లో మార్చి జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతున్న అసత్యం మేస్త్రి అంతేకాకుండా ఆ ఫ్లాట్లు కొంటున్న కస్టమర్ల దగ్గర నుండి ఒక్కొక్క ఫ్లాటు 50 లక్షలు చొప్పున 25 లక్షల వైట్ 25 లక్షలు బ్లాక్ అని అక్రమ సంపాదనని కోట్ల రూపాయల్లో సంపాదించుకున్న అసత్యం మేస్త్రి దీనిపైన వెంటనే జీవీఎంసీ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ అక్రమ నిర్మాణాల దండ మాఫియాను అరికట్టాలని కోరుకుంటున్నాం.

# ఎన్నికల అక్రమాలపై నిరంతర నిఘా

**విజయనగరం:** ప్రజాస్వామ్యం మనుగడకు ఎన్నికలే మూలాధారం. ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కృషి చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు, వారి వినతుల స్వీకరణకు వివిధ వ్యవస్థలను అందుబాటులో ఉంచారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకొనేందుకు ఇవన్నీ దోహదపడతాయి. అత్యంత కీలకమైన ఈ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేసేందుకు, ఎన్నికల ప్రక్రియపై నిరంతర నిఘా కోసం, వివిధ విభాగాలతో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటయ్యింది.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఏర్పాటైన ఈ ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌లో కంప్లయింట్ సెల్ ముఖ్యమైన పాత్రను పోషిస్తోంది. దీని ఆధ్వర్యంలో సి-విజిల్, కాల్ సెంటర్, 1950 హెల్ప్‌లైన్ తదితర విభాగాలను ఏర్పాటు చేశారు. ఆయా విభాగాలకు వచ్చే ఫిర్యాదులను, వినతులను విశ్లేషించి, సంబంధిత అధికారులద్వారా వాటిపై తక్షణమే చర్యలు చేపడుతున్నారు. ఇలా ఇప్పటివరకు వివిధ విభాగాలకు 150 ఫిర్యాదులు, వినతులు అందగా, వీటిలో ఇప్పటికే 140 పరిష్కరించారు. ఈ ఎన్నికల కంట్రోల్ రూమును నేరుగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పర్యవేక్షిస్తున్నారు. కంప్లయింట్ సెల్‌కు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి (సిపిఓ) పి.బాలాజీ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తున్నారు.

**అక్రమాలపై ఉక్కుపాదం మోపే సి విజిల్ యాప్**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేసేందుకు, అక్రమాలపై వీలైనంత వేగంగా, సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదు చేసేందుకు ప్రజలకిచ్చిన గొప్ప అవకాశం సి-విజిల్ మొబైల్ యాప్. ఇటీవలే అందుబాటులో వచ్చిన ఈ యాప్ ను పౌరులు ఎవరైనా గూగుల్ ప్లే స్టోర్ నుంచి తమ మొబైల్‌కు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏదైనా అంశంపై ఫిర్యాదు చేయడానికి ఈ యాప్‌ను తెరిచి, విండోలో సంబంధిత అంశానికి సంబంధించిన ఫొటో లేదా 2 నిమిషాల వీడియో తీసి లైవ్‌గా అప్‌లోడ్ చేయాలి. దాని గురించి క్రిందన కొన్ని వ్యాఖ్యాల్లో వివరించవచ్చు. కేవలం లైవ్ ఫొటోలు, వీడియోలను, జియో కోర్డినేట్స్‌తో సహా ఇది స్వీకరించి పంపుతుంది. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత ఫ్లయింగ్ స్క్వాడ్ లేదా ఇతర అధికారులకు సమాచారం వెళ్తుంది. జియో కోఆర్డినేటర్స్ ఆధారంగా అధికారులు సంఘటనా స్థలానికి వెంటనే చేరుకొనే అవకాశం కలుగుతుంది. ఆ అంశాన్ని స్క్వాడ్ పరిశీలించి, కేవలం 100 నిమిషాల్లోనే చర్యలు తీసుకుంటారు.

**ఓటర్ హెల్ప్ లైన్ 1950**

ఓటర్లకు అన్ని రకాల సహాయ సహకారాలను అందించేందుకు ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ ఇది. ఈ టోల్‌ఫ్రీ నంబరుకు జిల్లాకు చెందిన ఓటర్లు నేరుగా ఫోన్ చేసి తమ , సమస్యలను తెలియజేయవచ్చు. కావాల్సిన సేవలను పొందవచ్చు. ఈ కాల్ సెంటర్ 24 గంటలూ పనిచేస్తుంది. ఇక్కడకు వచ్చిన ఫోన్లను రికార్డు చేసి, చర్యల కోసం సంబంధి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పంపిస్తారు.

**24 గంటల కాల్ సెంటర్**

ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన వెంటనే, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కాల్ సెంటర్ ఏర్పాటయ్యింది. ఫోన్ నెంబర్లు 08922-797120, 08922-797124కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఇది కూడా 24 గంటలూ పనిచేస్తుంది. ఇక్కడికి వచ్చే ఫిర్యాదులను, వినతులను తక్షణమే సంబంధిత అధికారులకు పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నదీలేనిదీ ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

**ఎన్‌జిఎస్ పోర్టల్**

నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ వెబ్ సైట్‌లో ఓటర్లు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే ఓటర్ హెల్ప్‌లైన్, ఓటర్ పోర్టల్, ఓటర్ మిత్రా లో కూడా ఫిర్యాదు చేయవచ్చు. తమ వినతులను అందజేయవచ్చు. ఆయా వెబ్ సైట్లకు లేదా హెల్ప్ లైన్లకు వచ్చిన ఫిర్యాదులు, వినతులను పరిశీలించి సంబంధి విభాగాలకు, ఆయా శాఖల అధికారులకు పంపించడం జరుగుతుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల అధికారికి కూడా నేరుగా ఫిర్యాదు చేసే అవకాశాన్ని కూడా కల్పించారు.

**సాక్ష్యం యాప్**

ఇది ప్రత్యేకంగా దివ్యాంగుల కోసం రూపొందించింది. సదరం ప్రకారం 40 శాతం వికలాంగత్వం దాటిని దివ్యాంగులు ఇంటినుంచే వివిధ సేవలను పొందే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. దీనికోసం సాక్ష్యం (ఎస్ఏకెఎస్‌హెచ్ఎఎం) యాప్‌లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. అలాగే ఓటు రిజిస్ట్రేషన్, బదిలీలు, మార్పులు, ఎపిక్ కార్డులో మార్పు, రవాణా సదుపాయం, వీల్ ఛైర్ తదితర ఏర్పాట్లకోసం కూడా ఈ యాప్‌లో దివ్యాంగులు ధరఖాస్తు చేసుకోవాలి.

**మీడియా మోనటరింగ్ సెల్**



పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికలకు సంబంధించి వచ్చే వార్తలు, వ్యతిరేక వార్తలు, ప్రకటనలను ఈ విభాగం నిరంతరం పరిశీలిస్తుంది. ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై వచ్చే వార్తలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అనధికార ప్రకటనలు, అనుమతి లేని ప్రచార వార్తలు, పెయిడ్ న్యూస్ ను సేకరించి చర్యల నిమిత్తం సంబంధిత ఆర్‌ఓలకు పంపిస్తారు. వీటికి సంబంధించి ఇప్పటివరకు 24 ఉల్లంఘనలను గుర్తించారు. ఈ విభాగాన్ని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్ పర్యవేక్షిస్తున్నారు.

**సోషల్ మీడియా విభాగం**

ఇప్పుడు ఎన్నికల ప్రక్రియలో సోషల్ మీడియా అత్యంత చురుకైన పాత్రను పోషిస్తోంది. ఫేస్‌బుక్, ఎక్స్(ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్, యు ట్యూబ్ తదితర సోషల్ మీడియాపై నిరంతరం నిఘా పెట్టేందుకు ఈ విభాగం ఏర్పాటయ్యింది. సోషల్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచారం, ప్రకటనలు, పోస్టింగులపై ఈ విభాగం అధికారులు నిరంతరం పర్యవేస్తున్నారు. అలాగే కొంతమంది రాజకీయ ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టి, వారు పెట్టే పోస్టింగులను పరిశీలిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించే పోస్టింగులపై చర్యలు తీసుకుంటారు. దీనిని జిల్లా గృహనిర్మాణశాఖ పిడి వి.శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పేరిట ప్రత్యేకంగా సోషల్ మీడియా అధికారికంగా ఖాతాలను తెరిచి, ఓటర్లను చైతన్య పరిచే పోస్టింగులను పెడుతున్నారు. వినతులను, ఫిర్యాదులను కూడా ఈ ఖాతాల ద్వారా స్వీకరించే అవకాశం ఉంది.

**రిపోర్ట్స్ మోనటరింగ్ సెల్**

వివిధ విభాగాలకు వచ్చే ఫిర్యాదులు, జిల్లాలో నమోదు చేసిన కేసులు, వాటిపై తీసుకున్న చర్యలను జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ముఖ్య ఎన్నికల అధికారికి ప్రతిరోజూ పంపించడం జరుగుతుంది. అన్ని విభాగాలనుంచి రిపోర్ట్స్ సేకరించి, తుది నివేదికను తయారు చేస్తారు. ఈ రిపోర్ట్స్ మోనటరింగ్ విభాగాన్ని జిల్లాపరిషత్ డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, వ్యయ పరిశీలన నోడల్ అధికారులు సైతం ఎన్నికల కంట్రోల్ రూమ్ నుంచే పర్యవేక్షిస్తున్నారు.

# వైసీపీ హయాంలో ముస్లిం సంక్షేమం సున్నా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వ పాలనలో ముస్లిం మైనారిటీ ల పరిస్థితి అధ్వానంగా తయారు అయిందని జనసేన నేత సాదిక్ పేర్కొన్నారు. టౌన్ కొత్త రోడ్డు దరి జన సేన కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన ఐదేళ్లకు రిపోర్ట్ కార్డు ఇస్తున్నాం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చాలా అమలు కాలేదు. వైఎస్సార్ కి మైనార్టీలు అంటే ఎంతో అభిమానం వుండేది. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాము అని హామీ ఇచ్చినా ఏర్పాటు చేయలేదు. ఐదు లక్షల రుణం 45 ఏళ్లకే పెన్షన్ సబ్ ప్లాన్ నిధులు ఇవ్వలేదు.

మైనార్టీల వివాహానికి లక్ష ఇస్తామన్నారు. వధూవరులు ఇద్దరు టెన్త్ పాస్ అవ్వాలి అన్న షరతు పెట్టారు.

టీడీపీ హయాంలో 40,202 మంది కి ఇవ్వగా, వైసీపీ హయాంలో 6,346 మందికి మాత్రమే షాది తోఫా ఇచ్చారు. గతంలో ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చేవారు.

టీడీపీ హయాంలో 12,50,000 మందికి ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఏమి ఇవ్వలేదు. వైసీపీ హయాంలో

ముస్లింల పరిస్థితి చిరిగిన బానియన్లు వేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిధులు విడుదల చేయలేదు. చైర్ మన్ కి కనీసం కుర్చీలు కూడా లేవు విదేశీ విద్య కూడా అండ లేదు. వీరికి గతంలో రూ.20 లక్షలు ఇచ్చే వారు అని గుర్తు చేశారు.

టాప్ - 100 యూనివర్సిటీ లో సీట్ వస్తె నిధులు ఇస్తామనడం విడ్డూరంగా వుంది అని ఎద్దేవా చేశారు. వక్ఫ్ ఆస్తులకు రీ సర్వే చేయలేదు. రాష్ట్రంలో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు కి టీడీపీ సన్నాహాలు కింద ఉర్వకల్లు వద్ద 144 ఎకరాలు భూమి కేటాయించారు అని గుర్తు చేశారు.

ఈ భూమి వైసీపీ నేతలు కబ్జా కి యత్నం అని పత్రికల్లో వార్తలు వచ్చాయి అని గుర్తు చేశారు.

ఇమాములకు ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదు అని మండి పడ్డారు.

మౌసం, ఇమామ్ లకు గౌరవ వేతనం పెంచలేదు.

ఐదు లక్షల బీమా లేదు, ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో

ముస్లింలకు భద్రత లేదు అని విచారం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో పలువురు ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనకాపల్లి రైల్వే ప్రయాణికులతో ఆటలాడుతున్న రైల్వే శాఖ. భీశెట్టి బాబ్జి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ప్రధాన కేంద్రం నుండి ప్రతిరోజూ ఉదయం విశాఖపట్నం వెళ్లి వచ్చే సుమారు ఐదు వేల మంది రైల్వే ప్రయాణికులకు సమయానికి రైళ్ళు లేక తగిన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడానికి రైల్వే అధికారులకు సమయం లేదని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆరోపించారు సోమవారం అనకాపల్లి జేనసేన పార్టీ కార్యాలయంలో రైల్వే డిఆర్ఎమ్, జీఎం కి రాసిన లేఖను విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు అనకాపల్లి నుండి ప్రభుత్వ ఉద్యోగులు,వ్యాపారులు,చిల్లర వర్తకులు సాధారణ ప్రయాణికులు విశాఖపట్నం వెళ్ళి రావడానికి పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ రైల్వే డిఆర్ఎమ్, జీఎం,లకు లేఖ రాసానని తెలిపారు గడచిన రెండు నెలలుగా గుంటూరు,రాయగడ,మచిలీపట్నం, ఎక్స్ప్రెస్ లు,విశాఖపట్నం కాకినాడ పోర్ట్ ఎక్స్ప్రెస్ క్యాన్సిల్ చేసారని,నాందేడ్ ఎక్స్ప్రెస్ ని అనకాపల్లి లో ఆపరని, కాచిగూడ ట్రైన్ లో ఎవ్వరిని ఎక్కనివ్వరని,విశాఖపట్నం రాజమండ్రి ఎప్పుడూ లేటేనని చాలా ట్రైన్లకు ఉన్న జనరల్ బోగీలు తగ్గించేసారని,రైల్వే ప్రయాణికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని భీశెట్టి అన్నారు,పేరుకే అనకాపల్లిని జిల్లా గా ప్రకటించినా జిల్లా కి సరిపోయే మౌలిక సదుపాయాలు లేవని,రైల్వే స్టేషన్ పరిస్థితి మరీ దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు, రైల్వే అధికారులు వెంటనే ప్రయాణికుల సమస్యల పై స్పందించకపోతే సమస్య ను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు, ఈ సమావేశంలో కొలసాని రమణ,అన్నం వెంకటరావు,కనుబుడ్డి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగ సందర్భంగా తారా మసీదుకు రక్షణ కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మద్దిలపాలెం మంగాపురం కాలనీ 22వ వార్డులో ఉన్న తార మసీదు వద్ద ఎంవిపి లా అండ్ ఆర్డర్ ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది హోలీ పండుగ సందర్భంగా ఎటువంటి అల్లులు జరగకుండా చూసేందుకు విశాఖ జిల్లా పోలీస్ కమిషనర్ వారు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలో హోలీ పండుగ సందర్భంగా ఎటువంటి అల్లులు జరగకుండా విశాఖ సిటీ కమిషనర్ గారి ఆదేశాలు మేరకు ఏర్పాటు చేయడం జరిగింది.

## జనసేన అభ్యర్థి కొణతాల కు మద్దతుగా ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మున్సిపల్ పాత 19వ వార్డులో జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ కున్ని చేకూర్చాలని కోరుతూ పార్టీ పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ ,మల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మూడు పార్టీలు నాయకులు కార్యకర్తలు పాల్గొని ఓటర్లను చైతన్య పరచడానికి గ్లాస్ గుర్తును చూపిస్తూ మూడు పార్టీల తరపున కొణతాల రామకృష్ణ పోటీ చేస్తున్నారని వైసిపి పాలనలో ప్రజలపై పన్నుల భారాలు పెంచారని, కరెంటు ఇంచార్జీలు తొమ్మిది సార్లు పెంచి వినియోగదారుల కొన్ని భారం పెంచుతున్నారని సంక్షేమ పథకాల పేరుతో అప్పులు చేసి ప్రజల నెత్తిన రుద్దుతున్నారని ఈ సైకో జగన్ రెడ్డి పాలన పోవాలంటే ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ కు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వు పీలా రమణారావు కొణతాల అప్పలరాజు కాండ్రేగుల ఉమా సాలాపు నాయుడు దొడ్డి జగదీష్ పెతకంశెట్టి వెంకటరావు చదరం శివ అప్పారావు దాడి వాసు మల్ల మోహన్ ఆళ్ల గోవిందా పిలా నాని మద్దాల నారాయణరావు దొడ్డి నూక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడని ఆదుకున్న వైసీపీ నాయకులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం మజ్జివలస గ్రామ వాస్తవ్యులు పల్ల సూరిబాబు ఇటీవల ప్రమాదానికి గురికావడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు లేబర్ వర్క్ చేసుకొని జీవనం సాగిస్తున్న సూరిబాబు యాక్సిడెంట్ అయి నెల రోజులుగా పడుతున్న ఇబ్బందులను చూసి వైసిపి నాయకులు నీలాపు సూర్యనారాయణ రెడ్డి నిత్య సేవకులు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సూరిబాబు కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర వస్తువులు ఏర్పాటుచేయడం జరిగింది.

## అవంతి గెలుపు కు కృషి చేస్తున్న జిల్లా యువజన విభాగం కార్యదర్శి, ఇల్లాపు వెంకట జగన్



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపు కోసం జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట జగన్ ఆనందపురం మండలంలోని గిడిజాల పంచాయతీ లో ముచ్చేర్ల పంచాయతీ లో ఎన్నికలు ప్రచారం లో భాగంగా వృద్ధులను ప్రత్యేకంగా కలిసి సీఎం జగన్మోహన్ రెడ్డి పెంచిన పెన్షన్ వివరాలను తెలుపుతూ రానున్న రోజుల్లో మరింత న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఈ సందర్భంగా చెపుతూ ముచ్చటగా మూడోసారి నిలబెడుతున్న అవంతి శ్రీనివాస్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామాల్లో గడపగడపకు వెళ్లి పర్యటించి అవంతి గెలుపు కోసం అభ్యర్థించారు.

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తతతో ఉండాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎం.వి.ఎస్ బాలాజీ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆయన అధ్యక్షతన డిఎల్ఓ ఆఫీసులో అవగాహన సదస్సు జరిగింది. డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ చికిత్సతో క్షయ వ్యాధి పూర్తిగా నివారించ వచ్చని చెప్పారు. వారం రోజులు పైబడి దగ్గుతో బాధపడుతున్న వారు కెల్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. డాక్టర్ సలహా మేరకు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందన్నారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులతో కలిసి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. అవును మనం టీబిని అంతం చేయగలం," "టీబిఓడిపోతుంది దేశం గెలుస్తుంది" "టీబి అంతం మనందరి పంతం "అనే నినాదాలతో సాగింది. తరువాత సిబ్బందికి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఎల్ఓ ఆఫీస్ లో వైద్య సిబ్బందికి, టీబిచాంపియన్స్ కి, బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో పీహెచ్ సి వైద్యులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆనంద హోలీ వేడుకలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆశ్రమంలో గల వృద్ధులు మరియు ట్యూషన్ విద్యార్థులు హోలీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం కూడా వివేకానంద ఆశ్రమ వాసులు ఈ హోలీ వేడుకలను సంతోషంగా జరుపుకుంటూ ఉంటారు. ఈ సంవత్సరం ట్యూషన్ విద్యార్థులతో కలిసి, తమ మనమడులు, మనవరాలు గా భావించి, ఆనందోత్సాహా ల తో తమ ఆనందాన్ని పంచుకున్నారు. సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, ప్రతి పండుగ కూడా మా ఆశ్రమ వాసులు సంతోషంగా జరుపుకోవాలని, భగవంతుని ఆశీస్సులతో వాళ్లు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రచారంలోదూసుకెళ్తూ...హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎంవీవీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైసిపి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవీవీసత్యనారాయణ పాదయాత్ర సోమవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 18వవార్డు ఎంవీపీ కాలనీలో నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా జరిగిన మేలు అభివృద్ధిని వివరించి వైసిపి పార్టీకి మద్దతు ఇవ్వాలని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఎంవీపీ కాలనీ ప్రాంతాల్లో హోలీ వేడుకల సంబరాల్లో పాల్గొన్నారు. కుల మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ మరల ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదిం చాల న్నారు.కార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# సమిష్టిగా పోరాడుదాం విజయం సాధిద్దాం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమిష్టిగా పోరాడుదాం విజయం సాధిద్ధాం అని తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన వంశీ తో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ మనం సమిష్టిగా సమన్వయంతో పని చేసి ఘన విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసి జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.




# పద్మనాభంలో అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పద్మనాభ మండలంలోని పద్మనాభం గ్రామంలో ని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద స్థానిక అయ్యప్పస్వామి సేవా పీఠం అధ్వర్యంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు, విశేష అర్చనలు చేశారు. అయ్యప్ప స్వామి చరణాలను ఆలపించారు. అనంతరం 110 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. భక్తులకు, బాటసారులకు పంచామృత ప్రసాదం, చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పీఠం సభ్యులు ఆల్తి రాజు, కే. పద్దరాజు, డి.రమణ, ఎన్.ఉపేంద్ర, సిహెచ్ శ్రీను, సూర్యం, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉబర్ డ్రైవర్లకు అండగా ప్రజాశాంతి పార్టీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉబర్ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజాశాంతి పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఎయిర్ పోర్ట్ వద్ద సోమవారం విశాఖ క్యాబ్ డ్రైవర్ల యూనియన్ చేపడుతున్న సమ్మె కు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజాశాంతి పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జిలకర్ర రవికుమార్, విశాఖ పార్లమెంటరీ ఇంచార్జ్ రెడ్డి ఏసు పాదం మాట్లాడుతూ ఉబర్ డ్రైవర్ల సమ్మె నేటికీ ఎనిమిది రోజులు కావస్తున్నా వాళ్ళ సమస్యలను పరిష్కరించ టంలో యాజమాన్యం ప్రభుత్వం గాని పట్టించుకోకపోవడం బాధాకర మన్నారు. డిమాండ్లను పరిష్కరిం చాలని లేకపోతే నాలుగు వేల కుటుంబాలు రోడ్డున పడతాయ న్నారు. ప్లాట్ ఫారం ఫీజు 39 రూపాయలు తీసివేసి గతంలో ఇచ్చి తగ్గించిన రేటును పెంచాలని డిమాండ్ చేశారు. బుకింగ్ యాప్ లో ఎస్ యు వి ని పెట్టాలని, నైట్ ఫెయిర్స్ లో రాత్రి పది గంటల నుండి ఉదయం 6 గంటల వరకు 50% అదనపుగా ఇవ్వాలని ఇంటర్సిటీ రేట్ పెంచాలన్నారు. ఒకవేళ యాజమాన్యం పట్టించు కోకపోతే ప్రభుత్వం స్పందించి యాజమాన్యంతో మాట్లాడి వారి కోరికను నెరవేర్చాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంగా రానున్న ఎన్ని కలలో మా నాలుగువేల కుటుంబాల సత్తా ప్రభుత్వానికి చూపిస్తామని ఉబర్ డ్రైవర్లు హెచ్చరించారు. ఈ దీక్షలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ డి. భవాని, గాజువాక కోఆర్డినేటర్ మేకల సుభకర్, యూనియన్ జనరల్ సెక్రెటరీ ప్రెసిడెంట్ గౌరవ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పి పండూరిని పరామర్శించిన తెదేపా నేతలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక 84 వార్డులో చినరాజుపేటలో నివాసం ఉంటున్న శిల్పి పండూరి సత్యనారాయణ అనారోగ్యంతో అన్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలాబాబు పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ డాక్టర్ కేకేవిఎ నారాయణరావు వారు స్వగృహంలో సోమవారం ఉదయం కలుసుకొని ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ షుగర్ లెవెల్ పెరగడంతో కుడికాలు పట్టణ బొటన వేలు ఆపరేషన్ చేసి తొలగించారని విశ్రాంతి తీసుకుంటున్నానని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ గుర్తు గ్లాస్ అని గాజు గ్లాసును సత్యనారాయణ భార్యకు నాగ జగదీష్ అందించారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ బత్తుల శ్రీనివాసరావు అయిత అప్పల నారాయణ వానపల్లి త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కం మైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# ఘనంగా హోలీ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం ఖంభోల్జ్ సాహిత్యం ద్వారా హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. గుజరాత్‌కు చెందిన ముఖ్య అతిథి డాక్టర్ గులాబ్‌చంద్ పటేల్, మహాత్మా గాంధీ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు, సరస్వతి వందన ఉష దావదా ప్రముఖులందరికీ ఘన స్వాగతం పలికారు. శైలేష్ వానియా శైల్ రంగస్థల సహకారం అందించాడు ప్రీతి పర్మార్ ప్రీత్ మొత్తం 31 మంది కవులు తమ కంపోజిషన్‌లను తెరపైకి తెచ్చారు. వాట్సాప్ గ్రూప్‌లో 487 మంది గుంపు ఉన్నారు, ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శైలేష్ వానియా శైల్ డిజిటల్ సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు. ఎట్టకేలకు కిరణ్ చోంకర్ దీవానీ గుజరాత్‌కు నీలేష్ రాథోడ్ నీల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కవి సదస్సులో గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, బీహార్ మొదలైన రాష్ట్రాల కవులు మధ్యాహ్నం 12.00 గంటలకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫోరమ్.ఆర్ మెహతా భరత్ మాతా కీ జై నాద్ నుండి తన వీడ్కోలును సమర్పించారు.

# శ్రీమతి భమిడిపాటి లలిత మాధవ్‌కు ఓగిరాల జ్ఞానానంద స్మారక పురస్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ మ్యూజిక్ అకాడమి వారి మార్చ్ 2024 కార్యక్రమములో ప్రముఖ గాత్ర సంగీత విదుషి శ్రీమతి భమిడిపాటి లలిత మాధవ్(చెన్నై)గారిస్వామి ఓగిరాల జ్ఞానానంద స్మారక పురస్కార ప్రదానము చేయడమైనది. సభలో అకాడమి ఉపాధ్యక్షులు రాజారావు, డా.పేరాల బాలమురళీక్రిష్ణ, సెక్రటరి శ్రీ శ్రీనివాస్, చిఫ్ పాట్రన్ శ్రీ విజయకుమార్ పాల్గొన్నారు. సభలో ముందుగా విశాఖకు చెందిన ప్రముఖ గాత్ర సంగీత విద్వన్మణి మన సుధారాణికి కేంద్ర సంగీతనాటక అకాడమి పురస్కారము అందుకున్న శుభవేళ అకాడమి ఆమెను ఘనంగా సత్కరించారు. తదుపరి లలిత మాధవ్ తన గాత్ర సంగీత సభను డా. మావుడూరి సత్యనారాయణ శర్మ వాయులీనముపై, సుసరాపు సుబ్రహ్మణ్యం మృదంగముపై, బంకుపల్లి దుర్గాప్రసాద్ శర్మ ఘటముపై సహకరించగా శ్రోతల మన్ననలను అందుకున్నారు. సహకార్యదర్శి ఆయ్యగారి భుజంగరావు వందన సమర్పణతో కార్యక్రమము సుసంపన్నమైనది.

# బీచ్ లలో ఆలివ్ రిడ్లే తాబేళ్ళ సంతానవృద్ధికి సంరక్షణ, పరిశుభ్రతా చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతరించిపోతున్న అరుదైన ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణకు మహా విశాఖ నగర పరిధిలోగల బీచ్ లలో ఆలివ్ రిడ్లే తాబేళ్ళ సంతానోత్పత్తికి సంరక్షణ, పరిశుభ్రతా చర్యలు చేపడుతున్నట్లు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో గల అన్ని బీచ్ ల నందు ఎకో వైజాగ్ నేపథ్యంలో ఎకో బ్లూ కార్యక్రమాలలో భాగంగా, నిత్యం అన్ని బీచ్ లలో మెకానికల్ బీచ్ క్లీనింగ్ యంత్రాలతో పరిశుభ్రంగా సుందరమైన బీచ్ లుగా జీవీఎంసీ తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

అరుదైన ఆలివ్ రిడ్లే తాబేళ్లు సముద్ర తీర ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం అక్టోబర్, నవంబర్ నెలల్లో వలస వచ్చి గుడ్లు పెట్టి వాటి సంతానాన్ని వృద్ధి చేసుకొని మరలా మే నెలలో వాటి పిల్లలతో సముద్రంలో చేరుకునే ప్రక్రియ ప్రతి సంవత్సరం విశాఖ బీచ్ ల నందు జరుగుతుందని కమిషనర్ తెలిపారు. . అంతరించిపోతున్న అరుదైన ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణకు జీవీఎంసీ రామకృష్ణ బీచ్, సాగర్ నగర్, చేపల ఉప్పాడ, పెదనాగమయ్యపాలెం బీచ్ ల నందు మెకానికల్ బీచ్ క్లీనింగ్ నకు బదులు మే నెల చివరి వరకు మాన్యువల్ పద్ధతిలో ఆయా బీచ్ లను పారిశుద్ధ్య కార్మికులచే పరిశుభ్రతా చర్యలు చేపడుతూ, తాబేళ్ళ సంతాన ఉత్పత్తికి సంరక్షణ చర్యలను జీవీఎంసీ చేపట్టడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

కావున,బీచ్‌లలో సందర్శించే సందర్శకులు,విహారయాత్రికులు వ్యర్థాలను బీచ్ లలో పడవేయకుండా సమీపంలో గల డస్ట్ బిన్ లను ఉపయోగించాలని, తాబేళ్ళ సంతాన ఉత్పత్తికి ఆటంక పరచరాదని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ఆర్కె బీచ్ , అప్పికొండ బీచ్ లలో మునిగిపోతున్న యువకులను కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహావిశాఖ నగర పాలక సంస్థ జోన్ -4 , ఆర్కే బీచ్ , జోన్ -6 అప్పికొండ బీచ్ లలో సోమవారం హెూలీ సందర్భంగా స్నానానికి సముద్రంలో దిగి మునిగిపోతున్న నలుగురు యువకులను గమనించి జీవీఎంసీ లైఫ్ గార్డులు వారిని రక్షించి ప్రాణాలు కాపాడడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీకి చెందిన కౌశిక్ 20 , బషీర్ 19 , తుంగ్లాం ప్రాంతానికి చెందిన సన్నీ కుమార్ 17, గోల్ కుమార్ 23 వయస్సు గల కాలేజీ విద్యార్థులు హెూలీ వేడుకల్లో భాగంగా విశాఖ ఆర్కే బీచ్ పాండురంగాపురం, అప్పికొండ బీచ్ సమీపంలో ఆటవిడుపుగా స్నానాలకు బీచ్ లోకి వెళ్ళగా ప్రమాదవశాత్తు మునిగిపోతున్న వారిని జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ హరీష్, నవీన్, అరవింద్, అచ్చన్న, కిషోర్, వెంకటేష్ ,తాతారావు లతోపాటు పోలీస్ పెట్రోలింగ్ వై గణపతి తదితరులు వారిని ఒడ్డుకు చేర్చారని, వీరిలో ఒకరికి సి పి ఆర్ జరిపి వెంటనే 108 లో కేజీహెచ్ కు తరలించారని, అందరూ ప్రాణాలతో ఉన్నారని కమిషనర్ తెలిపారు.

విశాఖ నగర సుందర సముద్రతీరంలో విహరించేందుకు విహారయాత్రికులు, తీర్థయాత్రికులు నిత్యం విశాఖ నగరానికి విచ్చేయడం జరుగుచున్నందున, ఆటవిడుపుగా , ప్రమాదవశాత్తుగా సముద్రంలో కి వెళ్ళి ప్రాణాలు కోల్పోతున్న వారిని రక్షించేందుకు జీవీఎంసీ 42 మంది లైఫ్ గార్డులను ఇప్పటికే నియమించడం జరిగిందని, వారు నిరంతరం యారాడ ,అప్పికొండ, కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి బీచ్ ల వరకు నిఘాలో ఉంటూ సముద్రంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. విశాఖ నగర బీచ్ లలో విహరిస్తున్న వారు బీచ్ అందాలను చూస్తూ ఆహ్లాదంతో ఆనందంగా గడపాలని, సముద్రంలో దిగి ప్రమాదాలకు గురి కావద్దని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శివాజీ పాలెంలో భూమి పూజ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం 20వ వార్డు శివాజీ పాలెంలో శ్రీ చిన్న పాలమాంబ అమ్మవారి ఆలయం వెనుకనున్న భూభాగాన్ని శివాజీ పాలెం గ్రామ కమిటీ, పెద్దలు, దాతలు సహకారంతో, కొనడం జరిగింది ఆ యొక్క భూమి డెవలప్మెంట్ కొరకై ఈరోజు శంకుస్థాపన చేసిన శివాజీపాలెం గ్రామ ప్రెసిడెంట్ అప్పలమూర్తి గారు, శ్రీకృష్ణ సేవా సంఘం సభ్యులు, శివాజీపాలెం గ్రామ కమిటీలు, పెద్దలు, దాతలు, ఈ యొక్క భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమంలో 20వ వార్డు కార్పొరేటర్ ముప్పల లక్ష్మి సురేష్ గారు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వి.వి సత్యనారాయణ గారు, పాల్గొన్నారు. నా వంతు సహాయంగా ఏం కావాలన్నా ఇస్తానని మాట ఇచ్చిన ఎం.వి.వి సత్యనారాయణ.

# అవంతికి బ్రహ్మరథం పట్టిన గిడిజాల ముచ్చర్ల ప్రజలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం - ఆనందపురం మండలం గిడిజాల ముచ్చర్ల గ్రామాలలో భీమిలి ఎమ్మెల్యే అవంతికి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రమాదం పట్టారు

8వ రోజు ఎన్నికల ప్రచార సభ అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ముచ్చర్ల పంచాయతీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ప్రచార కార్యక్రమం కి విచ్చేసిన అవంతి కి - అడుగడుగునా ముచ్చర్ల పంచాయతీ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జగన్ జై అవంతి రావాలి జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హెూరెత్తిస్తూ మంగళ హారతులతో సాదర స్వాగతం పలకడం జరిగింది.

ప్రచారంలోభాగంగా అవంతి పంచాయతీ దారిపొడుగునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను - బొత్సా ఝాన్సీ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని అవంతి అభ్యర్థించారు.

అనంతరం అవంతి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనకు వైసిపి ప్రభుత్వం లో జగనన్న అందించిన పాలనకు మధ్య వ్యత్యాసం ప్రజలైన మీకే బాగా తెలుసునని,గత ప్రభుత్వాలు పాలన మాదిరిగా వైసిపి పాలనలో లంచాలు లేవు,దళారి వ్యవస్థ లేదు, ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లేదు,నాయకులు పథకాలు అమలు కానీయకుండా అడ్డుకునే పరిస్థితి లేదు,అర్హత ఉంటె చాలు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కడ కూర్చొని బటన్ నొక్కితే నేరుగా మీ ఖాతాల్లో కే డబ్బులు జమ అవుతున్నాయి.తొలి కోడి కూయక మునుపే మీ గడప దగ్గర కు వాలంటీర్లు వచ్చి తలుపు తట్టి చిరునవ్వుతో ఠంచన్ గా పెన్షన్లు తో పాటు మీ పథకాలు అందించడం జరుగుతుంది.రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా మళ్ళీ జగనన్న వస్తేనే మీకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన తో పాటు మరింత సుపరిపాలన అందించడం జరుగుతుంది.లేదంటే గతంలో మాదిరిగా కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లంచాలు ఇవ్వడం ఇలా ప్రతీది నరకం చూడటమే కనుక మీకు అన్నం పెట్టె వారు కావాలో సున్నం పెట్టే వారు కావాలో మీకు మీరుగా ఆలోచించుకొని భీమిలీ లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా - యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ మాట్లాడారు.

ఈ ప్రచార సభలో ఆనందపురం మండలం వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏసుదాస్



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో జరిగిన ఎఐటియుసి మహా సభలలో జిల్లా నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా యలమంచిలికి చెందిన గనిశెట్టి ఏసుదాస్ ను ఎన్నికున్నట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డివిజన్ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 1996 వ సంవత్సరం నుంచి నేటి వరకు సుమారు 28 సంవత్సరాల పాటూ కార్మిక సంఘాలను బలోపేతం చేయడం,వాటి నిర్మాణం, పోరాటాల్లో క్రియాశీలకంగా వ్యవహరించినందుకు గాను ఏసుదాస్ కు ఎఐటియుసి తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు.ఈ సందర్భంగా ఏసుదాస్ తో పాటూ డివిజన్ కార్మిక సంఘ సభ్యులు రాష్ట్ర, జిల్లా ఎఐటియుసి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఏసుదాస్ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ సమస్యలపై మరింతగా పోరాటాలు చేయుటకు నూతన భాద్యతలను మరింత శ్రద్ధగా చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ బాధ్యతలు పొందడానికి సహకరించిన కార్మిక సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.


ఆహ్వానం
కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ (ర)
విశాఖపట్నం
'సాంస్కృతిక రథసారథి' డి.సి.హెచ్. తిరుపతిరాజు సంస్మరణ దినం
&
ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు

వేదిక : పౌరగ్రంథాలయం (ఎ.సి.) ద్వారకానగర్, విశాఖపట్నం
తేది : 27-3-2024 (బుధవారం) సా॥ 6.00 ని॥ల నుండి 8.30 ని॥ల వరకు

సభాధ్యక్షులు
శ్రీ చౌదరి అప్పారావు
అధ్యక్షులు, కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్

గౌరవ ముఖ్య అతిథులు
శ్రీ దాడి సత్యనారాయణ
గౌరవాధ్యక్షులు కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ (ఎక్స్ డిప్యూటి మేయర్, జి.వి.ఎమ్.సి)
శ్రీ డా॥ జి.ఎస్. ప్రసాద రెడ్డి. నటుడు, దర్శకుడు, రచయిత,న్యాయనిర్ణేత
శ్రీ చలసాని కృష్ణప్రసాద్, నటుడు, దర్శకుడు, రచయిత,న్యాయనిర్ణేత
శ్రీ ఎ. నారాయణ రావు కళాభిమాని, కళాపోషకులు
శ్రీ ఎ. బంగారయ్య, కళాభిమాని, కళాపోషకులు

అభినందన చందనం
శ్రీ నాయుడు గోపి
సాంఘిక, చారిత్రాత్మక, పౌరాణిక, రంగస్థల, టి.వి. చలనచిత్ర, నటదర్శకులు
శ్రీ ఎ. చంద్రశేఖర రావు (చంద్రం)
కళాభిమాని, నటులు, దర్శకులు, కళాపోషకులు,న్యాయనిర్ణేత
శ్రీ తాళాబత్తుల వెంకటేశ్వర రావు
నాటక రచయిత, నటులు, దర్శకులు
శ్రీ కోరు కొండ శేషగిరి రావు
రంగస్థల నటులు, న్యాయనిర్ణేత

వ్యాఖ్యాతలు : శ్రీ ఓలేటి శంకర్ సంయుక్త కార్యదర్శి
శ్రీ వర్రె నాంచారయ్య, నిర్వాహక కార్యదర్శి

సాంస్కృతిక కార్యక్రమాలు
శ్రీమతి శివజ్యోతి, ఎమ్.వి. సుబ్రహ్మణ్యం, అన్వేష్, బృందం లఘునాటికలు
'శాస్త్రీయ, జానపద నృత్యాలు'

అందరూ ఆహ్వానితులే..
కార్యవర్గం
కె.వి.మెమోరియల్ ఆర్ట్స్


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676